Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 153
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం, 09, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## విద్యుత్ శాఖ బకాయిలు 85 వేల కోట్లు



3లో..

## ముఖ్యమంత్రుల ఎంపికపై
# వీడని ఉత్కంఠ





**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడి ఐదు రోజులైనా ఆ మూడు రాష్ట్రాల్లో ఇంకా ముఖ్యమంత్రులను ఎంపిక చేయలేదు. ఆయా రాష్ట్రాల కొత్త ముఖ్యమంత్రుల పేర్లు ఇప్పటికీ ఖరారు కాలేదు. ఈ క్రమంలో ఆ మూడు రాష్ట్రాల్లో సీఎంల ఎంపిక కోసం బీజేపీ తొమ్మిది మంది పరిశీలకులను నియమించింది. ఒక్కో కమిటీలో ముగ్గురు పరిశీలకుల చొప్పున మూడు రాష్ట్రాలకు మూడు కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల్లో ముగ్గురు కేంద్రమంత్రులు కూడా ఉన్నారు. రాజస్థాన్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటైన కమిటీలో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ వినోద్ తావ్డే, రాజ్యసభ ఎంపీ సరోజ్ పాండే సభ్యులుగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటు చేసిన కమిటీలో హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ కే లక్ష్మణ్, ఆశా లక్డా పరిశీలకులుగా ఉన్నారు. కేంద్ర వ్యవసాయ, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ ముండా, షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, మిగతా 3లో..

## ప్రజాభవన్‌లో మొదలైన
# ప్రజాదర్బార్



- భారీగా తరలివచ్చిన ప్రజలు
- అర్జీలు స్వీకరించిన సిఎం రేవంత్
- ధరణి, భూ సమస్యలపై వినతుల వెల్లువ
- రాష్ట్రంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్న మోత్కుపల్లి

**హైదరాబాద్ :** సామా న్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌కు సామాన్యులు తరలి వచ్చారు. తమ సమ స్యలనువివరించారు. ధరణి సమస్యలు, తమ భూములు నేతలు కబ్జాలు చేశారని, డబుల్ బెడ్ రూంలు ఇప్పించాలని, అడ్వకేట్ రైట్స్ యాక్ట్ రూపకల్పన చేయాలని, టీచర్ 317 జీవో ఇవ్వాలని కోరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిని కలవడా నికి కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చారు. కాగా ప్రజా దర్బా ర్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంతవాహనంలోనే జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి ప్రజాదర్బార్‌కు చేరుకు న్నా రు. అనంతరం ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ మొదలైంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర మంత్రులు పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగాఅర్జీలను సీఎం రేవంత్, మంత్రులు స్వీకరించారు. మరో వైపు ప్రజాదర్బార్‌కు మంచి స్పందన లభిస్తోంది.

మిగతా 2లో..

## విచారణ పేరుతో ఎక్కువ కాలంలో జైలులో ఉంచడం
# సరికాదు



### సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** లిక్కర్ పాలసీ కేసులో దర్యాప్తు సంస్థల సుదీర్ఘ విచారణ తీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ పేరుతో సుదీర్ఘ కాలం ఎవరినీ కటకటాల వెనుక ఉంచడం సరికాదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయ స్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. పేరనోడ్ రికార్డ్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ బినయ్ బాబుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. "విచారణకు ముందు ఎక్కువకాలం ఎవరినీ మీరు జైలులో ఉంచరాదు. ఇది సరికాదు. ఇలా ఎందుకు జరుగుతోందో మాకు తెలియడం లేదు. సీబీఐ, ఈడీ చేస్తున్న ఆరోపణలు పరస్పర విరుద్ధంగా ఉంటున్నాయి" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా అభిప్రాయపడ్డారు. బినయ్ బాబు ఇప్పటికే 13 నెలలు జైలులో ఉన్నారని జస్టిస్ ఎస్వీఎన్ భట్‌తో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో పలువురుని అరెస్టు చేయడం బీజేపీ, విపక్షాల మధ్య రాజకీయ వివాదం సృష్టించింది. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ మిగతా 3లో..

## ఆరోగ్యంపై ఆరా తీసిన ఏపి సిఎం జగన్



**హైదరాబాద్,డిసెంబర్8 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం రాత్రి బాత్రూమ్‌లో జారిపడటంతో గాయపడి యశోదాలో చేరారు. ఆయన్ను కుటుంబ సభ్యులు యశోద ఆస్పత్రికి తరలించగా తుంటి ఎముక విరిగిందని.. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన్ను ఆపరేషన్ థియేటర్‌కు తరలించారు. ఆపరేషన్‌కు దాదాపు 2 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాగా కేసీఆర్‌ను ఆపరేషన్ థియేటర్‌కు తరలించే ముందు ఆయనను చూసేందుకు భారీగా అభిమానులు యశోద ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఏపీ సీఎం జగన్ ఫోన్‌లో పరామర్శించారు. కాలు తుంటి ఎముకకు ఫ్రాక్చర్ కావడంతో శస్త్ర చికిత్స పొందుతున్న కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి జగన్ ఆరా తీశారు. ఈ మేరకు కేసీఆర్ తనయుడు మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని జగన్ ఆకాంక్షించారు.

# నేటినుంచే మహాలక్ష్మి పథకం అమలు


- నేటి నుంచే మహాలక్ష్మి పథకం అమలు
- ఫ్రీ బస్ సర్వీసును ప్రారంభించనున్న సిఎం రేవంత్
- బస్సు సర్వీసుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల
- గుర్తింపు కార్డు చూపి ప్రయాణం చేయొచ్చన్న ఆర్టీసి ఎండి





హైదరాబాద్,డిసెంబర్8 : తొలిరోజే రేవంత్‌రెడ్డి సర్కార్ తన మార్కు పాలన చూపించారు. రెండో రోజు కూడా పలు కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నిమిషాల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రెండు పథకాలు అమలుకు శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రెండోది రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించింది. ఇందులో భాగంగానే శనివారం సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వయసుల మహిళలు, ట్రాన్స్‌జెండర్స్‌కి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా నారీమణులు ప్రయాణం చేయొచ్చని పేర్కొంది. ఇక త్వరలో ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఆధారిత కార్డును ఆర్టీసీ యాజమాన్యం అందుబాటులోకి తేనుంది. అలాగే మహిళలకు సంబంధించిన చార్జీలను రీయింబర్స్ రూపంలో ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. తెలంగాణ పరిధి వరకు శనివారం మధ్యాహ్నం నుంచి ఉచిత బస్సు ప్రయాణ అమల్లోకి రానుంది. అంతరాష్ట్ర బస్సులకు కూడా తెలంగాణ పరిధి వరకు ఉచితం కల్పించింది. మొదటి వారం రోజుల పాటు ఎలాంటి ఐడెంటీ కార్డులు లేకుండానే ప్రయాణం చేయొచ్చని సూచించింది. ఈ మేరకు టీఎస్‌ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రకటించారు. అసెంబ్లీలో మధ్యాహ్నం 1:30 గంటలకు సీఎం రేవంత్ ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్థానికతకు ధ్రువీకరణకు గుర్తింపు కార్డు తప్పనిసరిగా చూపించాలన్నారు. బస్ భవన్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. మహాలక్ష్మి పథకం అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రేపు మధ్యాహ్నం ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం మిగతా 3లో..

### ప్రజానాడి




## నేటి ఉదయం ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణం

### అక్బర్ ఉంటే ప్రమాణం చేసేది లేదన్న రాజాసింగ్

### ఉదయం పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ కానున్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్8 :** తెలంగాణ కొత్త అసెంబ్లీ శనివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికైన ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. స్పీకర్ ఎన్నిక వరకూ ప్రొటెం స్పీకర్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణం చేయనున్నారు. అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన

## నాకు కొడంగల్ ఎంతో..
# మల్కాజిగిరి అంతే

- నన్ను ఢిల్లీస్థాయికి పంపిన ఘనత మీది
- మీకు జీవితాంతం రుణపడి ఉంటా
- రాజీనామా సందర్భంగా సిఎం రేవంత్ బహిరంగ లేఖ



**హైదరాబాద్,డిసెంబర్8 :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యత్వానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాజీనామా చేశారు. శుక్రవారం లోక్ సభ స్పీకర్ హోమ్ బిర్లాను కలిసి తన రాజీనామా పత్రాన్ని రేవంత్‌రెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ప్రజలకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. నా రాజకీయ ప్రస్థానంలో కొడంగల్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో, మిగతా 3లో..

## లోక్‌సభకు రేవంత్ రెడ్డి
# రాజీనామా

### స్పీకర్ ఓంబిర్లాను కలిసి లేఖ అందచేత



**న్యూఢిల్లీ, డిసెంబర్8 :** సిఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి మల్కాజిగిరి లోక్‌సభ సీటుకు రాజీనామా చేశారు. స్పీకర్ ఓం బిర్లాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమ య్యారు. లోక్‌సభ సభ్యత్వానికి రేవంత్ రెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ ఓం బిర్లాకు రేవంత్ రెడ్డి సమర్పించారు. స్పీకర్‌తో రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ వ్యవహారాల మాజీ ఇన్‌ఛార్జ్ మణిక్యం ఠాకూర్ సమావేశమ య్యారు. స్పీకర్‌తో భేటీ అనంతరం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్ బయలుదేరారు.

# కెటిఆర్, కవితలకు కౌంట్‌డౌన్

## మరో లేఖ విడుదల చేసిన సుఖేశ్



**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని, రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ మండోలి జైలు నుంచి మరో సంచలన లేఖను విడుదల చేశారు. కవిత, కేటీఆర్ అవినీతి బయటపడుతుందని తెలిపారు. వీరిద్దరూ త్వరలో జైలు క్లబ్‌లో చేరుతారన్నారు. డియర్ కేటీఆర్ బ్రదర్, కె.కవితక్క. అసెంబ్లీ ఎన్నికల్లో మీరు సాధించిన ఫలితాలకు అభినందనలు. మీ అబద్ధాలు, అత్యాశలు, అవినీతి తెలుగు ప్రజలకు అర్థమైనట్లే మీ అహంకారం కూడా అంతమవుతుందని కొన్ని నెలల క్రితం నేను చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. మీ గురించి తెలుసుకున్న ప్రజలు మీకు ఈ విధమైన తీర్పు ఇచ్చారు. మీరు నన్ను మోసగాడు అన్నారు. కానీ ఇవాళే మీరే మోసగాళ్లలా మిగిలిపోయారు. ఇప్పుడు మీకు, నాకు అట్టే తేడా ఏమీ లేదు. మీరు అవినీతిపరులు కాదని నిరూపించుకునేందుకు సిద్ధమవ్వండి. త్వరలోనే మీరు కూడా జైలు క్లబ్‌లో చేరుతారు. త్వరలోనే మీరంతా అమెరికాకు పయనమవుతారని భావిస్తున్నా. మీకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ దేశంలో చట్టం, సామాన్యుడి కంటే ఎవరూ శక్తివంతులు కాదు. ఫలితాల రోజు ఎక్స్‌లో తుపాకీ పట్టుకుని 3.0 అని మీరు పెట్టిన పోస్ట్ చూశాను. మీరు చెప్పిన 3.0 జైలు జీవితం త్వరలోనే ప్రారంభమవుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు అభినందనలు అని సుఖేష్ లేఖలో పేర్కొన్నారు.

# కెసిఆర్ కోసం ఆస్పత్రికి ఎవరూ రావద్దు

## కార్యకర్తలకు హరీష్ రావు సూచన



**హైదరాబాద్,డిసెంబర్8 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించేందుకు ఎవరూ హాస్పిటల్ రావొద్దని అభిమానులకు, కార్య కర్తలకు ఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని అభిమానులు ఆందోళన చెందవద్దన్నారు. కేసీఆర్‌ను పరిశీలించిన వైద్యులు తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు. దీంతో ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కేసీఆర్‌కు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయనున్నారు. కేసీఆర్ కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాలు పడుతుందని హరీశ్ రావు తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాలుజారి పడటంతో ఆయనకు గాయమైన విషయం తెలిసిందే. దీంతో గురువారం అర్ధరాత్రి సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. పరిశీలించిన వైద్యులు ఎడమ కాలి తుంటి ఎముక విరిగిందని నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. తుంటి ఎముక మార్పిడి చేయాలని, కోలుకోవడానికి 6 నుంచి 8 వారాలు పడుతుందని చెప్పారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వెల్లడించారు. కాగా, దవాఖానలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం వల్ల పెద్ద శస్త్ర చికిత్స జరుగనుంది. ఆయన త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతోపాటు తాము కూడా ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈమేరకు ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.

# ములుగు జిల్లాలో కాంగ్రెస్ సంబరాలు



**ములుగు,డిసెంబర్8 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ములుగు జిల్లా, వెంకటాపురంలో కాంగ్రెస్ నేతలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సందడి చేశారు. దశాబ్దం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బాణాసంచా కాల్చారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు జేజేలు పలికి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరోవైపు సీతక్క మంత్రి కావడంతో ములుగు జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. తొలిసారి తమ సీతక్క మంత్రి కావడంతో ఆనందం పంచుకున్నారు.

# రెండ్రోజులపాటు అసెంబ్లీ

## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్



**హైదరాబాద్,డిసెంబర్8 :** శనివారం నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రెండ్రోజుల పాటు ఈ సమావేశాలు జరిపించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీని నియమించింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. కొత్త స్పీకర్ ఎన్నికయ్యేంత వరకూ అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటిదాకా ప్రొటెం స్పీకర్ ఎవరన్నదానిపై చర్చ జరిగింది. సీనియారిటీ ప్రకారం మాజీ సీఎం కేసీఆర్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాల్సి ఉంది. 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఇంతలోనే బాత్రూంలో కాలు జారి గాయాల పాలయ్యారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 8 వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఉన్నారు. ఇక కాంగ్రెస్‌లో ఆరుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యేల్లో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కానీ వీరిద్దరూ మంత్రులుగా ప్రమా ణస్వీకారం చేశారు. మొత్తానికి రేవంత్ సర్కార్ అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం అసెంబ్లీలో కాంగ్రెస్ -64 సీట్లు, బీఆర్ఎస్-39 మంది, బీజేపీ-8మంది, ఎంఐఎం-7కు, సిపిఐకి ఒక సభ్యులు ఉన్నారు.

# బిజెపి రాష్ట్రాల్లో సిఎంలపై సందిగ్ధత

## మూడు రాష్ట్రాలకు కమిటీలనునియమించిన బిజెపి

**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన క్రమంలో సిఎం ఎవరన్నదానిపై స్పష్టం రాలేదు. ఆయా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులెవరనేదానిపై ఇంకా సందిగ్ధత వీడలేదు. ముఖ్యమంత్రి అభ్యర్థులు ఎక్కువగా పోటీలో ఉండటమే ఈ తర్జన భర్జనలకు కారణమని తెలుస్తోంది. ఈ సస్పెన్స్ కు తెరదించుతూ.. బీజేపీ శుక్రవారం కేంద్ర పరిశీలకులను నియమించింది. వీరు మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిగా ఎవర్ని ఉంచాలనే అంశంపై చర్చిస్తారు. రాజస్థాన్ పరిశీలకులుగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, వినోద్ తవాడే, సరోజ్ పాండేలను పార్టీ నియమించింది. మధ్యప్రదేశ్‌కు హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కె లక్ష్మణ్, ఆశ లక్రాలను నియమించింది. ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, దుష్యంత్ గౌతమ్‌లను పరిశీలకులుగా నియమించారు. పరిశీలకుల కమిటీ ముఖ్యమంత్రుల పేర్లను వారాంతంలో ప్రకటించే ఛాన్స్ ఉంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల సమావేశాలను పర్యవేక్షించేందుకు పరిశీలకులు ఆయా రాష్ట్రాలకు వెళ్తారని.. అక్కడ కాబోయే ముఖ్యమంత్రి పేరు వెల్లడించే అవకాశం ఉందని ఓ బీజేపీ నేత తెలిపారు. సీఎం ఎంపికపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ముఖ్యమంత్రులను ఎన్నుకోవడంలో సామాజిక, ప్రాంతీయ, పాలన, సంస్థాగత ప్రయోజనాలను దృష్టి ఉంచుకుంటారని తెలిపారు.

# ప్రజాభవన్‌లో మొదలైన ప్రజాదర్బార్

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- అర్జీలు స్వీకరించిన సిఎం రేవంత్
- ధరణి, భూ సమస్యలపై వినతుల వెల్లువ
- రాష్ట్రంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్న మోత్కుపల్లి



**హైదరాబాద్,డిసెంబర్8 :** తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొన్నారు. సామాన్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌కు సామాన్యులు తరలి వచ్చారు. తమ సమస్యలనువివరించారు. ధరణి సమస్యలు, తమ భూములు నేతలు కబ్జాలు చేశారని, డబుల్ బెడ్ రూంలు ఇప్పించాలని, అడ్వకేట్ రైట్స్ యాక్ట్ రూపకల్పన చేయాలని, టీచర్ 317 జీవో ఇవ్వాలని కోరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిని కలవడా నికి కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చారు. కాగా ప్రజా దర్బార్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంతవాహనంలోనే జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి ప్రజాదర్బార్‌కు చేరుకు న్నారు. అనంతరం ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ మొదలైంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర మంత్రులు పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగాఅర్జీలను సీఎం రేవంత్, మంత్రులు స్వీకరించారు. మరోవైపు ప్రజాదర్బార్‌కు మంచి స్పందన లభిస్తోంది. రాష్ట్ర నలుమూల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజాభవన్‌కు భారీగా ప్రజలు చేరుకున్నారు. తమ సమస్యలు నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం అవుతాయని బాధితులు భావిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే : రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌కు వచ్చిన ఆయన.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడుతూ.. ప్రజాదర్బార్ బాగుందన్నారు.వేలాది మంది ప్రజలు వారి సమస్యలు చెప్పుకోడానికి వస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఏ సీఎం చేయని పని రేవంత్ చేస్తున్నారని అభినందించారు. తాను చూడ్డానికి వచ్చానని చాలా సంతోషంగా ఉందన్నారు. గడీలు బద్దలు కొట్టి ప్రజలు వస్తున్నారని మోత్కుపల్లి నరసింహులు పేర్కొన్నారు.

# టీఎంసీ ఎంపీ మహువా మెయిత్రాపై బహిష్కరణ వేటు



**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారనే ఆరోపణలను ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మెయిత్రా పై బహిష్కరణ వేటు పడింది. పార్లమెంటు నైతిక విలువల కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరించాలంటూ 500 పేజీల నివేదకలో ఎథిక్స్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై చర్చ జరిపిన అనంతరం ఓటింగ్ నిర్వహించారు. నివేదికను లోక్‌సభ ఆమోదించడంతో ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటిం చారు.నివేదికపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేతలు అధీర్ రంజన్ చౌదరి, మనీష్ తివారీ తదితరులు మహువా మొయిత్రీని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. లోక్‌సభ నుంచి తనను బహిష్కరించడంపై మహువా మొయిత్రా పార్లమెంటు వెలుపల నిప్పులు చెరిగారు. బహిష్కరించే హక్కు ఎథిక్స్ కమిటీకి లేదని అన్నారు. ఇది మీ (బీజేపీ) ముగింపునకు ఆరంభం అంటూ ఘాటుగా విమర్శించారు. లోక్‌సభ నుంచి బహిష్కరించాలంటూ పార్లమెంటు ఎథిక్స్ కమిటీ సిఫారసు చేయడం, నివేదికను లోక్‌సభలో శుక్రవారంనాడు ప్రవేశపెట్టడంపై ఆమె ఘాటుగా స్పందించారు. "ఇక మహాభారత యుద్ధాన్ని చూస్తారు" అంటూ వ్యాఖ్యానించారు. నివేదికపై మహువా మొయిత్రా పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ.."దుర్గా మాత వచ్చింది. ఇక చూసుకుందాం. వినాశనం సంభవించినప్పుడు మొదట కనుమరుగయ్యేది వివేకమే, వస్త్రాపహరణను వాళ్లు మొదలుపెట్టారు. ఇక మహాభారత యుద్ధాన్ని చూస్తారు" అంటూ బీజేపీ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేశారు. లోకసభలో 500 పేజీలతో కూడిన నివేదికను బీజేపీ ఎంపీ, ఎథిక్స్ కమిటీ చైర్మన్ విజయ్ సోన్కర్ టీఎంసీ ఎంపీల ఆందోళనల మధ్య శుక్రవారం ఉదయం ప్రవేశపెట్టారు. ఎథిక్స్ కమిటీ నివేదక కాపీ తమకు ఇవ్వాలని, ఓటింగ్‌కు ముందు చర్చ జరిపాలని, టీఎంసీ మొయిత్రీ తన వాదన వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను టీఎంసీ ఎంపీలు కోరారు. కాగా, సభలో మహువా మొయిత్రా మాట్లాడేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి నిరాకరించారు. 2005లో స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారనే ఆరోపణలను ఎదుర్కొన్న 10 మంది ఎంపీలను సభలో మాట్లాడేందుకు అప్పటి స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ అనుమతి నిరాకరించారని అన్నారు. నాటి స్పీకర్లు పాటించిన సంప్రదాయాన్నే తాను అనుసరిస్తున్నట్టు ఓం బిర్లా చెప్పారు.

# చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసు జనవరి 19కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసు విచారణను జనవరి 19కి వాయిదా వేసింది. 17ఏ వ్యవహారంపై తీర్పు ఇచ్చేటట్లు అయితే వాయిదా వేయాలని లేదా విచారణ తేదీ ఖరారు చేయాలని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరారు. నోటీసులు జారీ చేసినా ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాది రంజిత్ కుమార్ కోర్టుకు తెలిపారు.తాము కౌంటర్ దాఖలు చేయడానికి సిద్ధంగానే ఉన్నామని.. కానీ 17ఏ తీర్పుతో ముడిపడి ఉందన్న విషయాన్ని సాల్వే ప్రస్తావించారు. దీంతో సాల్వే వాదనతో జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఏకీభవించింది. విచారణను జనవరి మూడో వారంలో చేపడతామని తెలిపింది. విచారణకు ఏదో ఒక తేదీ ఖరారు చేయాలని సాల్వే కోరగా.. ఆయన విజ్ఞప్తితో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌ను జనవరి 19కి వాయిదా వేసింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులకు, దానికి రిజాయిండర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ఎపిలో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

**అమరావతి,డిసెంబర్8 :** ఎన్నికల ముందు నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం వల విసిరింది. ఇప్పటికే గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాటు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇప్పుడు హడావుడిగా గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 81 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులు అయిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జనవరి 1 నుంచి 21 అర్ధరాత్రి వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో వెల్లడించింది. నోటిఫికేషన్ కోసం కమిషన్ వెబ్‌సైట్‌లో చూడాలని స్పష్టం చేసింది. మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరగనుంది. గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్-9, డీఎస్పీ-26 పోస్టులు ఉన్నాయి.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జయప్రదం చేయండి

- యాత్రలో పాల్గొననున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు.



**విజయవాడ,డిసెంబర్8 :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో రాయనపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు కోరారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో ఈనెల 9వ తేదిన నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హతగలిగిన ప్రతి ఒక్కరికి అందించాలన్నదే లక్ష్యమని దేశ ప్రధాని ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు 100 శాతం లబ్ధిదారులకు చేర్చే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. సంకల్ప యాత్రను గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో నిర్వహించి పథకాలపై అవగాహన కల్పించి అర్హత ఉండి ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలను వర్తించేలా చేస్తున్నట్లు వివరించారు. రాయనపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 9వ తేది ఉదయం నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొననున్నారన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా వారికి కూడా పథకాలను చేరువచేసే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమం ద్వారా మహిళాసాధికరిత, స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, జన ఔషధి సుగమ్ పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లతో పాటు మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశాన్ని ప్రజలకు తెలియ జేసేలా ఎల్ఈడి స్కీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డ్వామ పిడి జె. సునీత, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జె. సుమాన్, డిపివో జయచంద్ర గాంధీ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# నేటినుంచి తెలంగాణ మహిళలకు ఫ్రీ బస్

## లాంఛనంగా ప్రారంభించనున్న సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్8 :** ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం శనివారం నుంచి అమల్లోకి రానుంది. సిఎం రేవంత్ రెడ్డి దీనిని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇది కూడా ఒకటి. ఈనెల 9 నుంచి ఈ గ్యారెంటీ అమలులోకి వస్తుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈమేరకు మంత్రి వర్గంలో నిర్ణయం కూడా తీసుకున్నారు. మొత్తం ఆరు గ్యారెంటీలను వందరోజుల్లోపు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ముందుగా రెండు గ్యారెంటీలను అమలులోకి తెస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు ఇందులో ఒకటి కాగా, మహిళల ఉచిత ప్రయాణం మరో ప్రధాన గ్యారెంటీ. తెలంగాణ కంటే ముందు కర్నాటకలో కూడా ఇలాంటి గ్యారెంటీలను ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అక్కడ కూడా మహిళల ఉచిత ప్రయాణం అనే పథకాన్ని అమలులోకి తెచ్చింది కాంగ్రెస్. మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డా.. తర్వాత అంతా సర్దుకుపోయింది. కర్నాటక ప్రభుత్వం ఈ ఏడాది జూన్ నుంచి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చింది. కర్నాటకలో మొత్తం 22 వేల పైచిలుకు బస్సులున్నాయి. ఇందులో ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మాత్రమే మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం ఉంది. ఈ పథకం అమలులోకి రాక ముందు కర్నాటక బస్సుల్లో సగటున పురుషులు 60శాతం మంది ప్రయాణిస్తుండగా, మహిళలు 40శాతం మంది ప్రయాణిస్తున్నారు. ఉచిత ప్రయాణ పథకం అమలులోకి వచ్చాక ఈ నిష్పత్తిలో మార్పు వచ్చింది. మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం అక్కడి బస్సుల్లో మహిళలు 55శాతం మంది ప్రయాణిస్తుండగా, పురుషుల సంఖ్య సహజంగానే 45కి పడిపోయింది. మహిళలే ఎక్కువగా బస్సులు ఎక్కుతున్నారు. కర్నాటకకు చెందిన స్థానిక మహిళలకే ఆ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశముంది. కర్నాటక రాష్ట్రంలో తిరిగే బస్సుల్లో మాత్రమే ఈ వెసులుబాటు ఉంది. అంతర్ రాష్ట్ర సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లేదు. తెలంగాణలో ఈ పథకం నేటి నుంచి అమలులోకి వస్తుంది. కేబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ పథకంపై వివరాలు తెలియజేశారు. ఈనెల 9 నుంచి మహిళలు తమ గుర్తింపు కార్డు చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు అని చెప్పారు. ఆధార్ కార్డు లేదా ఇతర కార్డులు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశముంది. దీనిపై కాసేపట్లో విధివిధానాలు ఖరారు కానున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ఆ రాష్ట్రంలోని మహిళలను ఉద్దేశించి ప్రవేశపెట్టింది. అందుకే స్థానికత చూసేందుకు గుర్తింపు కార్డులు అడుగుతున్నారని తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల గుర్తింపు కార్డులు ఉన్నవారికి తెలంగాణ రాష్ట్ర సర్వీసుల్లో ప్రయాణించే అవకాశం ఉండదని అంటున్నారు. ప్రస్తుతానికి నిబంధనల గురించి ఆర్టీసీ ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. ఆర్టీసీ పూర్తి వివరాలు, నియమనిబంధనలు బయటపెడితే ఈ పథకంపై అందరికీ అవగాహన వచ్చే అవకాశముంది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అంటే.. వెంటనే దాని ప్రభావం ఆర్టీసీతోపాటు ఆటోవాలాలపై కూడా పడుతుంది. ఇప్పటి వరకు ఆటోలు ఎక్కి ప్రయాణించినవారంతా.. ఆర్టీసీ బస్సుకోసం వేచి చూస్తారు. కాస్త ఆలస్యమైనా ఆర్టీసీ ప్రయాణాన్నే కోరుకుంటారు. అంటే పరోక్షంగా ఆటోవాలాలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. కర్నాటకలో కూడా ఈ సమస్య ప్రారంభమైంది. అయితే మహిళల స్థానంలో పురుషులు ఎక్కువగా ఆటోలు ఎక్కడం వల్ల ఆ నష్టం కాస్త భర్తీ అయింది.

## ముఖ్యమంత్రుల ఎంపికపై వీడని ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

నేషనల్ జనరల్ సెక్రటరీ దుష్యంత్ కుమార్ గౌతమ్ ఛత్తీస్‌గఢ్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటు చేసిన పరిశీలకుల కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ మూడు కమిటీల్లో ఏ రాష్ట్రానికి సంబంధించిన కమిటీ పరిశీలకులు ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాల ఆధారంగా సీఎం అభ్యర్థులను ఖరారు చేస్తారు. ఈ కమిటీలు ఎంపిక చేసిన అభ్యర్థుల పేర్లను బీజేపీ జాతీయ నాయకత్వం కూడా పరిశీలించి ఫైనల్ చేస్తుంది.

## నేటినుంచే మహాలక్ష్మి పథకం అమలు

(మొదటిపేజీ తరువాయి)

చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ ఇస్తారు. వయసుతో సంబంధం లేకుండా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. ఈ పథకం వల్ల ప్రజా రవాణాకు మేలు జరుగుతుందని చెప్పారు. మహాలక్ష్మి పథకం అమలుతో ప్రజా రవాణా తిరిగి పుంజుకుంటుం దన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ సిబ్బంది నిబంధ నలు జారీ చేశామన్నారు. వారం రోజుల తర్వాత బస్సుల్లో ప్రయాణించే మహిళలు.. రాష్ట్రం, కేంద్రం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించాలన్నారు. మహిళలు బస్సు ఎక్కడైనా ఎక్కొచ్చు.. ఎక్కడైనా దిగొచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రయాణించొచ్చు అని స్పష్టం చేశారు. ఉచిత ప్రయాణాలకు ఎలాంటి పరిమితులు, షరతులు లేవని తెలిపారు. మహిళల టికెట్ ఛార్జీల మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో 40 శాతం మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. ఇది 55 శాతం దాకా వెళ్లే అవకాశం ఉంది. భవిష్యత్‌లో మరిన్ని సర్వీసులు పెంచే అవకాశం ఉంది. రోజు వారి ఆదాయం రూ. 14 కోట్లు ఉంది. పథకం అమలైన తర్వాత ఆదాయం 50 శాతం తగ్గిపోతోంది. అంటే రూ. 7 కోట్ల దాకా వస్తుంది. రీయింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. రాబోయే రోజుల్లో 1,050 కొత్త బస్సులు రాబోతున్నాయి. వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు తీసుకుంటున్నామని, అందులో 500 సిటీకి, 500 రూరల్ ఏరియాకు వస్తాయని సజ్జనార్ స్పష్టం చేశారు.

## విచారణ పేరుతో ఎక్కువ కాలంలో జైలులో ఉంచడం సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ ఈ అరెస్టులను తీవ్ర స్థాయిలో తప్పుపట్టింది. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో సహా ఇద్దరు సీనియర్ ఆప్ నేతలను ఈ కేసులో అరెస్టు చేశారు. సిసోడియా గత ఫిబ్రవరి నుంచి జైలులోనే ఉండగా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అక్టోబర్ నుంచి జైలులో ఉన్నారు. గత అక్టోబర్‌లో మనీష్ సిసోడియాకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఈ ఉత్తర్వును పునఃసమీక్షించాలని కోరుతూ సిసోడియా గతవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గత ఫిబ్రవరి 26న సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. తీహార్ జైలులో ఈడీ సుదీర్ఘ విచారణ జరిపి రెండు వారాల తర్వాత మార్చి 9న ఆయనను అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న సవరించిన లిక్కర్ ఎక్సైజ్ పాలసీని అమల్లోకి తెచ్చింది. అయితే అవినీతి ఆరోపణలు రావడంతో ఏడాది లోపే లిక్కర్ పాలసీ అమలును రద్దు చేసింది. హోల్‌సేలర్ల మార్జిన్ లాభం అసాధారణ రీతిలో 5 నుంచి 12 శాతం పెంచేసినట్టు దర్యాప్తు సంస్థల అభియోగంగా ఉంది.

## నేటి ఉదయం ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

విషయం విదితమే. అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇదిలావుంటే అక్బరుద్దీన్ ఉండగా తాము ప్రమాణం చేయమని గోషామహల్ బిజెపి ఎంపి రాజాసింగ్ ప్రకటించారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ప్రమాణస్వీకారం చేసేది లేదని తేల్చిచెప్పారు. రజాకార్ల వారసులైన ఎంఐఎం నేత సమక్షంలో ఓథ్ తీసుకునే ప్రసక్తే లేదని చెబుతున్నారు. 2018లో కూడా ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ ఉన్నందున ప్రమాణం చేయలేదని... ఈసారి కూడా అదే నిర్ణయం ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం బీజెఎల్పీ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరుగనుంది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. అలాగే ప్రమాణ స్వీకారంపై రాజాసింగ్ వ్యాఖ్యల నేపథ్యంలో మిగతా 7 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకున్నాక కిషన్‌రెడ్డి విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## గిరిజనలును ఆదరించిన ఘనత మీది

### రేవంత్ రెడ్డికి గిరిజన సంఘం అభినందనలు

**హైదరాబాద్,డిసెంబర్8 :** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నియమితులైన ఎనుముల రేవంత్ రెడ్డి, గిరిజన బిడ్డ సీతక్కతో పాటు మంత్రివర్గానికి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. ధర్మనాయక్, ఆర్. శ్రీరాం నాయక్ లు ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గిరిజనులకు అనేక రకాల వాగ్దానాలు చేసినందున వాటి అమలుకు కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పెంచిన రిజర్వేషన్ జీఓ 33ను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులందరికి హక్కు పత్రాల పంపిణీ, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి అన్ని జిల్లాల్లో ఐటిడిఏల ఏర్పాటు, నూతనంగా ఏర్పడిన ప్రతి తండాల గ్రామపంచాయతీకి కోటి రూపాయలు చొప్పున నిధులు, తండాల అభివృద్ధి బోర్డు, ప్రత్యేక ఎస్‌టి కమిషన్ ఏర్పాటు, ఆదివాసీ గిరిజన తెగలవారీగా మూడు కార్పొరేషన్ల ఏర్పాటు, ప్రతి గిరిజన కు టుంబానికి 15లక్షలరుణాలు,వివిధప్రభుత్వశాఖలు,కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఇండ్లు ఇండ్ల స్థలాలు, గిరిజన విద్య ఆరోగ్యం వంటి అంశాల్లోఇచ్చినహామీలను అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## నాకు కొడంగల్ ఎంతో.. మల్కాజిగిరి అంతే

(మొదటిపేజీ తరువాయి)

మల్కాజ్‌గిరికి అంతే ప్రాధాన్యత ఉంది. నన్ను దేశానికి పరిచయం చేసిన ఘనత మల్కాజ్‌గిరి ప్రజలదే. ఏ విశ్వాసంతో, ఏ అభిమానంతో నన్ను గెలిపించారో ఐదేళ్లు మీరు ఆశించిన ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేశాను. విస్తృత బాధ్యతల నేపథ్యంలో వ్యక్తిగతంగా కొన్నిసార్లు అనుకున్నంత సమయం ఇవ్వలేకపోయి ఉండొచ్చు. అలాంటి సందర్భంలో నా పరిస్థితిని మీరు సహృదయంతో అర్థం చేసుకున్నారు. తల్లి తన బిడ్డను దేశ రక్షణ కోసం పంపినట్టు, నన్ను మీరు తెలంగాణ రక్షణ కోసం గెలిపించి పంపారు. ఇన్నాళ్లు ఆ బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తించానని భావిస్తున్నాను. మల్కాజ్‌గిరి ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు. ఐదేళ్లే కాదు ఇక మీతో నా అనుబంధం.. నా గుండెల్లో మీ స్థానం శాశ్వతం. మల్కాజ్ గిరికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాడు మీరు పోసిన ఊపిరి... నా చివరి శ్వాస వరకు తెలంగాణ ఉజ్వల భవిత కోసం తపిస్తూనే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## నేడు బిఆర్‌ఎస్ ఎల్‌పి భేటీ

### కెసిఆర్‌నే లీడర్‌గా ఎన్నుకునే ఛాన్స్

**హైదరాబాద్,డిసెంబర్8 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నా నేపథ్యంలో బిఆఎస్ ఎల్పీ సమావేశం కానుంది. శనివారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ ఎల్పీ భేటీ జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరగనున్న ఈ భేటీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ హాజరు కానున్నారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాలను గెలుపొందిన సంగతి తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన భేటీ జరుగనుంది. బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్‌నే ఎన్నికోవచ్చిని తెలుస్తోంది. వనున్నారు. సమావేశంలోనే పార్టీ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీలో ను కేసీఆర్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. మొదట కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండటం లేదన్న వార్తలు వచ్చాయి. కేటీఆర్ , హరీశ్ రావు లేదా కడియం శ్రీహరి ఎల్పీ లీడర్ గా ఎన్నికవుతారని, అసెంబ్లీలో పార్టీని నడిపిస్తారని వార్తలు వచ్చాయి. కాని అసెంబ్లీలో అధికార పార్టీని దీటుగా అడ్డుకునేందుకు కేసీఆరే బరిలోకి దిగుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆరే బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఉండాలనుకుంటున్నట్లు ఎమ్మెల్యేలు కోరు కుంటున్నారు. ఆయన హాజరు కాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కేసీఆర్ నే తమ నేతగా ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేసీఆర్ నేతృత్వంలోనే ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. రెండు నెలల వరకూ.. అసెంబ్లీలో సమావేశాలు జరిగితే.. ఉపనేతలుగా ఎన్నికయ్యే వారు బాధ్యతలు నిర్వహిస్తారు. అధికారికంగా ప్రతిపక్ష నేతగా మాత్రం కేసీఆరే ఉంటారు. అలాగే కేసీఆర్ ఇక పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలని అనుకున్నారని.. కేటీఆర్ కు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు ఇవ్వాలనుకుంటున్నారని రెండు రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# ఢిల్లీకి బయలుదేరిన సీఎం రేవంత్

### మంత్రులుకు శాఖలపై అధిష్టానంతో చర్చ

### తిరిగి రాత్రికే ఇంటికి చేరుకోనున్న రేవంత్





**హైదరాబాద్,డిసెంబర్8 :** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనం అయ్యారు. అక్కడ పార్టీ అగ్రనాయకులతో ఆయన బేటీ కానున్నారు. కొత్తగా మంత్రులుగా 11 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కానీ 24 గంటలు కావోస్తున్న శాఖలపై ఇంకా క్లారిటీ రాలేదు. మంత్రుల శాఖల కేటాయింపుపై అధిష్ఠానంతో రేవంత్ చర్చించనున్నారు. ప్రమాణం చేసిన రోజే శాఖల కేటాయింపు అనేది ఆనవాయితీగా వస్తుంది. మంత్రుల శాఖలపై భేటీ తరవాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలాగే కేబినెట్ లో మరో ఆరు ఖాళీలపై కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ చర్చించనున్నారు. శాఖల కేటాయింపుపై ఇప్పటికే సస్పెన్స్ కొనసాగుతోంది. పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణపై అగ్రనేతలతో ఆయన చర్చించనున్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని ఇవాళ రాత్రికి హస్తిన నుంచి రేవంత్ తిరుగు ప్రయాణం కానున్నారు. శనివారం ఉదయం ప్రొటెం స్పీకర్ చేత రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం జరుగుతోంది. ఇప్పటికే అసెంబ్లీ స్వీకర్ గా దాదాపు గడ్డం ప్రసాద్ కుమార్ పేరు ఖరారు అయింది. ఉదయం 10:30 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు అసెంబ్లీ

సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన ఎంఎల్‌ఏల చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఉదయం 8:30 గంటలకు ప్రొటెం స్పీకర్ చేత రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఉదయం 10:30 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభకానున్నాయి. నాలుగు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు సాగనున్నాయి. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ పేరు దాదాపు ఖరారు అయ్యింది. తొలి రోజు అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్ శ్వేత పత్రం విడుదల చేయనున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకత వకలపై ప్రభుత్వం సభ ముందు ఉంచనుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. ఇకపోతేపార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేయనున్నారు. లోక్ సభ స్పీకర్ హోమ్ బిర్లాను వ్యక్తిగతంగా కలిసి తన రాజీనామా పత్రాన్ని రేవంత్ రెడ్డి సమర్పించనున్నారు. స్పీకర్‌తో భేటీ అనంతరం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్ బయలుదేరనున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మొదటి రోజు ప్రజాదర్బార్ విజయవంతంగా ముగిసింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు ప్రజాభవన్‌కు వచ్చి తమ సమస్యలను ప్రజాదర్బార్‌లో చెప్పుకున్నారు. ప్రజల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా అర్జీలు తీసుకున్నారు. విజయవంతంగా మొదటి రోజు ప్రజాదర్బార్‌ను ముగించారు. ప్రతీ శుక్రవారం ప్రజాదర్బార్ ఉంటుందని సీఎం రేవంత్ తెలిపారు. తొలిరోజు ప్రజాదర్బార్ విశేషాలను సీఎం రేవంత్ ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. 'జనం కష్టాలు వింటూ? కన్నీళ్లు తుడుస్తూ.. తొలి ప్రజా దర్బార్ సాగింది. జనం నుండి ఎదిగి ఆ జనం గుండె చప్పుడు విని వాళ్ల సేవకుడిగా సాయం చేసే అవకాశం రావడానికి మించి తృప్తి ఏముంటుంది!' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు.

# విద్యుత్ శాఖ బకాయిలు 85 వేల కోట్లు

### సిఎం సమీక్షలో అధికారుల వెల్లడి

### పిలిచినా హాజరుకాని ప్రభాకర్ రావు


### తనను ఎవరూ పిలవలేదన్న సిఎండి



**హైదరాబాద్,డిసెంబర్8 :** వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా..ధనిక రాష్ట్రంలో విద్యుత్ శాఖ బకాయిలు 85 కోట్లు ఉన్నట్లు తేలింది. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సమీక్షలో అధికారులు ఈ విషయం వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరయ్యారు. ఈనెల 3న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ పదవికి ప్రభాకర్ రావు రాజీనామా చేశారు. రాజీనామా చేసినా రివ్యూకు హాజరుకావాలని సీఎం రేవంత్ ఆదేశించారు. స్వయంగా సీఎం రేవంత్ ఆహ్వానించినప్పటికీ సీఎండీ ప్రభాకర్‌రావు సమావేశానికి హాజరుకాని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ శాఖ అంశంలో గురువారం సీఎం సీరియస్ అయిన విషయం తెలిసిందే. విద్యుత్ శాఖలో రూ.85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు చెప్పారు. సీఎండీ ప్రభాకర రావును సమీక్షకు రప్పించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ శుక్రవారం జరుగుతున్న విద్యుత్ శాఖ ప్రత్యేక సమీక్షకు సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరవడం చర్చనీయాంశంగా మారింది. అయితే విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరు కావాలంటూ తనను ఎవరూ పిలవలేదని ట్రాన్స్ కో, జెన్కో సిఎండీ దేవులపల్లి ప్రభాకరరావు స్పష్టం చేశారు. తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కరెంటు లెక్కల్లో అవకతవకలు జరిగాయనీ, అవి తేలేవరకూ సిఎండీ దేవులపల్లి రాజీనామాను ఆమోదించవద్దనీ ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా వార్తలు వచ్చాయి. అలాగే విద్యుత్ శాఖపై జరిగే సమీక్షా సమావేశానికి ఆయనను పిలవాలని సిఎం అధికారులను ఆదేశించారని కూడా తెలిసింది. అయితే తనకు ఎలాంటి సమాచారం లేదని, ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకుంటానని దేవులపల్లి అన్నారు.

# అస్సాం నిజానికి మయన్మార్‌లో భాగం

### సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్



**న్యూఢిల్లీ,డిసెంబర్8 :** అస్సాం నిజానికి మయన్మార్‌లో భాగమని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ఏ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 5 నుంచి విచారణ ప్రారంభించింది. ప్రతివాదుల తరుఫున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను గుర్తించడం చాలా కష్టమని తెలిపారు. అస్సాం వాస్తవానికి మయన్మార్‌లో ఒక భాగమని అన్నారు. 1824లో ఈ భూభాగాన్ని బ్రిటీష్ స్వాధీనం చేసుకుందని, ఒక ఒప్పందం ద్వారా అస్సాంను బ్రిటీష్ వారికి అప్పగించారని చెప్పారు. ఆ తర్వాత జరిగిన బెంగాల్ విభజనకు ముందు ఈస్ట్ బెంగాల్ (బంగ్లాదేశ్) ప్రాంతంతో ఈ భూభాగానికి సంబంధం ఉండేదని చారిత్రక ఆధారాలతో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారుల ప్రవేశాన్ని పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ఏ ద్వారా చట్టబద్ధం చేసినట్లు వివరించారు. కాగా, అస్సాం ఒప్పందం అమలులో భాగంగా 1966 జనవరి 1 నుంచి 1971 మార్చి 25 మధ్య అస్సాంలోకి ప్రవేశించిన నిర్దిష్ట విదేశీ వలసదారులు భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి సెక్షన్ 6 ఏ ద్వారా అనుమతించారని కపిల్ సిబల్ తెలిపారు. దీంతో అస్సాం రాష్ట్ర జనాభా, సంస్కృతిని ఇది బాగా ప్రభావితం చేసిందన్నారు. 'ప్రజలు, జనాభా వలసల గురించి చరిత్రలో ఉంది. అయితే ఎక్కడి నుంచి వలస వచ్చారో అన్నది మ్యాప్ చేయలేదు. అస్సాం చరిత్రను పరిశీలిస్తే, ఎవరు ఎప్పుడు ఎక్కడి నుంచి వచ్చారో అన్నది గుర్తించడం అసాధ్యమన్నది మీరు (ధర్మాసనం) గ్రహించవచ్చు' అని సుప్రీంకోర్టుకు తెలిపారు. మరోవైపు సీజెఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు ఏఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్, ఏబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం, ఇరు వర్గాల వాదనలు విన్నది. 1971 మార్చి 25 తర్వాత అస్సాం, ఈశాన్య రాష్ట్రాల్లోకి అక్రమ వలసదారుల ప్రవేశంపై వివరణాత్మక డేటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఆదేశించింది. కాగా, అక్రమ వలసదారులుగా పేర్కొంటూ అస్సాంలోని వేలాది మంది ప్రజల పౌరసత్వాన్ని రద్దు చేశారు.దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. తాము భారత పౌరులమేనని నిరూపించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

# బిజెపి కక్షసాధింపు చర్యలు : మమతా బెనర్జీ



**కోల్‌కతా,డిసెంబర్8 :** డబ్బు తీసుకుని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారనే ఆరోపణలపై టీఎంసీ ఎంపీ మహువ మొయిత్రను లోక్‌సభ నుంచి బహిష్కరించడం పట్ల పశ్చిమ బెంగాల్ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. తమ పార్టీ సహచరి మహువ మొయిత్రపై వేటు వేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. బహిష్కృత ఎంపీకి పార్టీ బాసటగా నిలుస్తుందని భరోసా ఇచ్చిన దీదీ బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తమ పార్టీ ఎంపీని బహిష్కరించాలని ఎథిక్స్ కమిటీ నివేదిక ఇచ్చిన అనంతరం మహువ మొయిత్రకు సభలో మాట్లాడే అవకాశం కల్పించకపోవడం దారుణమని అన్నారు. వివరణ ఇచ్చేందుకు ఎంపీకి అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన తీరును తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ ఆమెకు పూర్తిగా అండగా ఉంటుందని, ఆమెకు న్యాయం జరగాలని తాము కోరుకున్నా ప్రభుత్వం ఎలాంటి అవకాశం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇది బీజేపీ కక్షసాధింపు రాజకీయాలకు అద్దం పడుతోందని దీదీ పేర్కొన్నారు. ఇది పార్లమెంట్ చరిత్రలో విషాదకర రోజని దీదీ అన్నారు. మొయిత్రను బహిష్కరిస్తూ లోక్‌సభ నిర్ణయం రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడవడమేనని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో తమకూ మూడింట రెండు వంతుల మెజారిటీ ఉందని, ఎవరినైనా తక్షణమే బహిష్కరించే అవకాశం ఉందని, కానీ తాము ఇలాగే చేయాలా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలకు కేవలం రెండు, మూడు నెలల సమయం మాత్రమే ఉండగా ఇలాంటి ఘటన దురదృష్టకరమని, తాము అంగీకరించబోమని దీదీ స్పష్టం చేశారు.


## అల్మారాల నుంచి రూ. 200 కోట్లు సీజ్



**భువనేశ్వర్,డిసెంబర్8 :** ఒడిశాలోని డిస్టలర్ కంపెనీపై రెండు రోజుల నుంచి ఐటీశాఖ తనిఖీలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే బౌద్ డిస్టిల్లరీ కంపెనీ నుంచి సుమారు 250 కోట్ల నగదును సీజ్ చేశారు. జార్ఖండ్‌లో కూడా ఆ కంపెనీ ఆఫీసులపై దాడి జరిగింది. ఇంకా ఆ కంపెనీలపై ఐటీశాఖ తనిఖీలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. తొలి రోజు సుమారు 50 కోట్ల క్యాష్‌ను సీజ్ చేశారు. ఇప్పుడు ఆ అమౌంట్ 200 కోట్లు దాటింది. ఆ మొత్తాన్ని లెక్కపెట్టేందుకు మూడు డజన్ల కౌంటింగ్ మెషీన్లు వాడారు. సామర్థ్యానికి తగ్గ లేనటువంటి మెషీన్లు ఉండడం వల్ల ఇంకా కౌంటింగ్ ప్రక్రియ జరుగుతోంది. జార్ఖండ్‌కు చెందిన రాజ్యసభ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ ఆఫీసుల్లోనూ సోదాలు జరిగాయి. సుమారు 200 కోట్ల మేర నగదు అల్మారాల్లో కుక్కిపెట్టారు. బాలానగర్ జిల్లాలో ఉన్న డిస్టిల్లరీ గ్రూపు సెంటర్ నుంచి ఆ మొత్తాన్ని సీజ్ చేవారు. సంబల్‌పుర్, సుందర్‌ఘర్, బొకారో, రాంచీల్లోనూ ఐటీశాఖ సోదాలు జరిగాయి.

## ఒకేరోజు 9 మంది నవజాత శివువులు మృతి

**కోల్‌కతా,డిసెంబర్8 :** ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క రోజే 9 మంది నవజాత శిశువులు మరణించారు. రెండేళ్ల వయసున్న చిన్నారి కూడా చనిపోయింది. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గత 24 గంటల్లో ముర్షిదాబాద్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో 9 మంది నవజాత శిశువులు మరణించారు. రెండేళ్ల చిన్నారి కూడా చనిపోవడం కలకలం రేపింది. అయితే పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే గుండె సంబంధ వ్యాధులు, తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులు చనిపోయినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. కాగా, చాలా మంది శిశువులు 500 గ్రాములు లేదా 600 గ్రాముల తక్కువ బరువుతో పుట్టారని, వారంతా ఇతర ఆసుపత్రుల నుంచి చాలా ఆలస్యంగా ఇక్కడ అడ్మిట్ అయ్యారని మెడికల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కమ్ వైస్ ప్రిన్సిపల్ అమిత్ కుమార్ దాహ్ తెలిపారు. ఈ నేపథ్యంలో అలాంటి శిశువులను కాపాడటం చాలా కష్టమని అన్నారు. అయితే ఒకే రోజు 9 మంది నవజాత శిశువుల మరణించడంపై దర్యాప్తు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



# ఇండియా కూటమిలో అప్పుడే లుకలుకలు

మూడు రాష్ట్రాల్లో ఓటమితో కాంగ్రెస్‌కు మళ్లీ భంగపాటు తప్పలడం లేదు. ఇండియా కూటమిలో లుకలుకలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌ను నమ్మేందుకు ఇతర పార్టీలు సిద్ధంగా లేవు. ఇది ఓ రకంగా ఇండియా కూటమి మనుగడను సవాల్ చేసేదిలా ఉంది. అందుకే ఢిల్లీలో జరగాల్సిన కూటమి భేటీ వాయిదా పడింది. మమతా బెనర్జీ, నితీశ్ కుమార్ లాంటి వారు హాజరు కాబోమని తేల్చి చెప్పారు. త్వరలో పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగబోతున్న తరుణంలో ఇది కాంగ్రెస్‌కు శరీఘాతంగా చూడాలి. ఎన్నికల ముందున్న ఉత్సాహం ఇప్పుడు ఫలితాల తరవాత కానరావడం లేదు. ఆమ్ ఆద్మీకి కూడా గట్టి దెబ్బ తగిలింది. తాము కోల్పోయిన ఓబీసీ, దళిత, ఆదివాసీ, మైనారిటీ ఓటు బ్యాంకును తిరిగి పొందేందుకు కాంగ్రెస్ చేసిన ఎత్తుగడ ఫలించలేదు. మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో కులగణన అంశం తెరపైకి తెచ్చినా.. ఫలించలేదు. దేశాన్ని ఏకం చేసే విషయాలను వదిలి విచ్ఛిన్నం చేసే కులగణనపై బిజెపి గట్టిగానే ఎదరించింది. కులాలు వద్దంటూనే కులగణన తేవాలన్న ఆలోచనలపై ప్రధాని మోడీ గట్టిగానే వ్యతిరేకించారు. సమాజంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ ఫళితాలను విశ్లేషిస్తే.. ఉత్తరాదిలో బిజెపిని ప్రజలు ఆదరించారు. ఇది ఓరకంగా మోడీకి విజయంగానే భావించాలి. తెలంగాణ ఎన్నికలు కేవలం కెసిఆర్ అహంభావంపై తిరుగుబాటుగా చూడాలి. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు ప్రజలను పట్టించుకోలేదు. ఎన్నికలయ్యాక బస్సుల్లో జనాలను ఫామ్‌హౌజ్‌కు పిలిపించి మాట్లాడడం కెసిఆర్ నైజం తెలిసిపోయింది. అధికారంలో ఉంటే కలవకపోవడం.. లేకుంటే రా రమ్మని పిలవడం ప్రజలు గమనించారు. మొత్తంగా దేశంలో బిజెపికి ఆదరణ పెరుగుతోందని అర్థం అయ్యింది. తెలంగాణలో కూడా బిజెపి బిఆర్ఎస్‌తో లోపాయకారిగా ఒప్పందం చేసుకుని భంగపడింది. లేకుంటే ఇక్కడ పరిస్థితి మరోలా ఉండేది. అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజలకు చేరువయ్యేలా చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వవచ్చు. ఇకపోతే దేశంలో కులగణనను విడిచి పెట్టి అభివృద్ధి, వెనకబాటు తనంపై పార్టీలు పోరాడాలి. కలుగణన అంశాన్ని ఆధారంగా అందలం ఎక్కాలని చూసే పార్టీలకు భంగపాటు తప్పదని ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఫలితాలు తేల్చాయి. బిహార్‌లో కులాల ఆధారంగా జరిగిన సర్వే ప్రకటించిన తర్వాత దేశంలో కాంగ్రెస్‌కు ఒక బలమైన సైద్ధాంతిక భూమిక లభించింది. మోదీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ ఆమోదింపజేశాక, మహిళా ఓటు బ్యాంక్ దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని మరింత పటిష్ఠం చేసుకునే అవకాశాన్ని కులగణన ద్వారా పొందాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో దీనిని జాతీయ ఎజెండా చేయాలని ప్రయత్నించి భంగపడ్డాయి. హిందూత్వ ప్రభావ పరిధిలోంచి ఆయా కులాలు బయటపడకుండే చూడాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ లక్ష్యంగా ఉంది. కులగణన ద్వారా హిందువులు విభజనకు గురికాకుండా ఐక్యం చేయాలన్నది మోదీ ఆలోచన. దానిని గండికొట్టి లబ్దిపొందాన్నది కాంగ్రెస్ ఎజెండా. అయితే కులాల అస్తిత్వాన్ని, వాటికి లభిస్తున్న అవకాశాలను ఒక చర్చనీయాంశంగా మార్చి తమకు అనుకూలంగా మార్పు చేసేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ప్రయత్ని స్తున్నాయి. ఒక రకంగా ప్రతిపక్షాల ఎజెండా బీజేపీ హిందూత్వ వాదానికి ఒక సవాల్ లాంటిదనే చెప్పాలి. కాంగ్రెస్ విషయానికి వస్తే కర్ణాటక ఎన్నికల్లోనే సామాజిక న్యాయాన్ని తన అస్త్రంగా ఉపయోగించుకుంది. అదే అస్త్రాన్ని ఇప్పుడు జాతీయ స్థాయిలో ఉపయోగించుకునేందుకు వ్యూహరచన చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి దీనిని పెద్ద ఎజెండా తీసుకుని

వెళ్ళడం ద్వారా చేస్తున్న ప్రయత్నాలు కాంగ్రెస్ లేదా ఇతర పార్టీలకు లాభించకపోవచ్చు. కులజనగణన నిర్వహించాలని కాంగ్రెస్ తాజాగా డిమాండ్ చేయడం అందు లో భాగమే. మహిళా రిజర్వేషన్‌లోనూ ఓబీసీలకు సైతం కోటా కావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనాభాకు తగ్గట్లుగా ఆయా వర్గాలకు హక్కులు లభించాలని డిమాండ్ తెరపైకి తేవడంలో కాంగ్రెస్ ఓటుబ్యాంక్ రాజకీయం దాగివుంది. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 45 శాతం ఓబీసీలు ఉన్నారు. ఆ రాష్ట్రంలో కమల్‌నాథ్ 15 నెలల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఓబీసీ కోటాను 14 నుంచి 27 శాతానికి పెంచారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించడానికి రెండు రోజుల ముందే రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ తన రాష్ట్రంలో కూడా కుల జనగణన జరిపిస్తానని ప్రకటించారు. ఓ సర్వే ప్రకారం రాజస్థాన్‌లో కూడా 35 నుంచి 40 శాతం ఓబీసీలు ఉన్నారు.

ఈ వర్గాలు అధికంగా ఉన్న రాజస్థాన్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు లభిస్తాయని, అది జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పూర్వవైభవానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ భావించింది. గతంలో మండల్ కమిషన్‌ను సమర్థించిన పార్టీలన్నీ ఇప్పుడు 'ఇండియా' కూటమిలో ఉండడం ద్వారా కులగణనకు డిమాండ్‌ను బలంగా తీసుకుని వచ్చింది. అయితే ఈ మూడు రాష్ట్రాల్లో ఈ అంశాన్ని ప్రజలు పెద్దగా ఆదరించలేదు. కులగణన ద్వారా లాభం లేదని ప్రజలు కూడా గమనించారు. నిజానికి ఇప్పుడు బిజెపి గెలిచిన ఈ మూడ రాష్ట్రాలు గతంలో కాంగ్రెస్ గెలిచినవే. అయితే మధ్యప్రదేశ్‌లో మాత్రం బిజెపి ఎత్తులకు కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. మొత్తంగా కాంగ్రెస్ ఓటమితో ఇండియా కూటమి కూడా బలహీనపడినట్లుగానే భావించాలి. తెలంగాణలో గెలుపును అన్ని పార్టీలు కూడా కెసిఆర్‌పై వ్యతిరేక ఓటుగానే భావిస్తున్నాయి. అందుకే కాంగ్రెస్ ఓటమితే ఇండియా కూటమి ముందుకు సాగడం అనుమానంగానే ఉంది.

# అపర శ్రీ శుకుడు రాజన్న శాస్త్రి

## డిసెంబర్ 9... పరమ భాగవత తోత్తముని జయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

కోటి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి ఆఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహానుభావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవచనాలకు దేశవిదేశీయులు సైతం అభిమానులయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

**జీవిత విశేషాలు:** గుండి లక్ష్మీనరసింహ ఘనాపాటీ, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొఝుల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్యయనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానికనుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకరణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయో గీంద్ర భిక్షుగీత, ఉద్దవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లాద, గజేంద్ర బ్రహ్మోస్తవర ములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అంద రూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతుడుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపోవడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాలబాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితంతువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవచనాలతో దాతలుగా మార్చేవారు. భాగవతంలో 18వేల శ్లోకాలు కంఠతా చదువుతూ అర్థతాత్పర్యాదులను వివరించ గలిగే అసాధారణ ధారణ శక్తి కలవారు. శాస్త్రి పాలరాతి విగ్ర హాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాడూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్క రింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మీ దంపతులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను



2005లో శాస్త్రి కుమారుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి మురహరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రా యాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచురించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహనీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మలీనులైనారు.

### శాస్త్రి ప్రతిభకు నిదర్శనాలు...

1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనాలను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యూస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజిల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్థతాత్పర్యాదులతో వివరించారు. కరపాత్ర స్వామీజీ, శృంగేరీ, కంచి, కామకోటీ, పుష్పగిరి పీఠాధిపుతులు, మధ్వ పీఠాధిపతులు, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కరీంనగర్ కాంగ్రెస్ కురు వృద్ధులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు ఇల్లు కట్టిస్తానన్నా, కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొండూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తా మన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ " శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# రంగ వల్లి



అప్పుడే పాఠశాల ప్రారంభమై రెండు పీరియడ్లు గడిచిపోయాయి .పిల్లలందరూ ఎంతో హుషారుగా తమ పుస్తకాలను సంచిలో నుంచి బయటకు తీస్తూ తరువాత తరగతి కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు కానీ అక్కడే ఉన్న వల్లి మాత్రం చాలా భయంగా, గాభరాగా తర్వాత తరగతి కోసం తన పుస్తకాలను సిద్ధం చేసుకుంటోంది. అందుకు కారణం వల్లికి సైన్స్ బొమ్మలు అంటే కష్టం కానీ ఆమె మిగిలిన అన్ని సబ్జెక్టులను సబ్జెక్టులో బాగా అందవేసినచేయి లాంటిదిలెక్కలు అన్న ,తెలుగు అన్న, ఇంగ్లీషు అన్న ,ఆమెకు భలే ఇష్టం .క్లాసులు స్టార్ట్ అయ్యాయి అంటే చాలు ఆమె ముఖంలో వెలుగు అంతా ఇంతా కాదు. కానీ సైన్స్ క్లాస్ మొదలయిందంటే ఆమెకు ఎందుకో గాభరా గా ఉండడం మొదటి నుండి అలవాటయింది.అప్పుడే తరగతి గది లోనికి సైన్స్ మాస్టర్ ప్రవేశించారు .ఆయన పేరు వెంకటేశ్వరరావు ఆయన ఆ పాఠశాలకు ట్రాన్స్ఫర్ పైన వచ్చి నెల రోజులు కావస్తోంది. ఇప్పుడిప్పుడే పిల్లలందరూ ఆయనకు అల వాటు పడుతున్నారు .పాఠశాలలో తరగతుల ను, అందులోని పిల్లలను, వారి మనస్తత్వాల ను అలవాటు చేసుకోవడానికి ఆయనకు ఈ తక్కువ సమయం సరిపోయింది. వెంకటేశ్వరరావు మాస్టారు పాఠాలు చెప్పడం లోనే కాదు పిల్లలపై సబ్జెక్టు భయాన్ని బెత్తంతో కాక తన తీయటి మాటలతో పోగొట్టే రకం. ఆయన తరగతి గది లోనికి ప్రవేశించిన వెంటనే పిల్లలను శాస్త్ర వ్యక్తుల పేర్లు ,వారు చేసిన కృషి ,వారు కనిపెట్టిన అంశాలు ఇలాంటివి రోజుకు కొన్ని చెప్పించి తరువాత కూర్చోబెట్టారు. దీంతో వారికి కొత్త పేర్లు వారి శాస్త్ర కృషి అన్న బాగా ఇష్టం ఏర్పడింది. ఇక మాస్టారు గమనించినది అందరి పిల్లలకంటే వల్లిది చాలా సున్నిత మనస్తత్వం. ఆమెకు అన్ని పాఠ్యాంశాలూ అర్థం అవుతున్నాయి. కానీ ఒక్క బొమ్మలు గీయడంలో మాత్రమే ఆమె ఇబ్బంది పడుతోంది. ఇది గమనించిన మాస్టారు ఆమెను దగ్గరకు పిలిచి చూడు వల్లి నీకు సైన్స్ బాగా వచ్చు బొమ్మలు ఇందులో కేవలం ఒక భాగం మాత్రమే కాబట్టి నీవు ఇలాంటి చిన్న విషయాలకు భయపడితే మొత్తం సబ్జెక్టు కోల్పోయే అవకాశం ఉంది. భయపడకు బొమ్మలు అనేది గీయడం ద్వారా, రోజు ప్రాక్టీస్ చేయడం ద్వారా నీకు సులభతరమవుతుంది .అంటూ ఆమె లో ఉన్న భయాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు .కాలం గడుస్తున్న కొద్దీ పల్లి లో వల్లి లో ఉన్న భయం పెద్దది కాసాగింది .ఇంతలో దసరా పండగ సెలవులు వచ్చాయి సెలవులు ప్రారంభం కావడానికి ముందు రోజే పాఠశాలలో ఆడపిల్లలందరికీ ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో పాఠశాలలోని అన్ని తరగతుల పిల్లలు చురుగ్గా పాల్గొన్నారు. ముందు రోజు మైదానాన్ని బాగా శుభ్రం చేసి గ్రామంలో నుంచి సేకరించిన పేడతో కళ్లాపి చల్లి పిల్లలందరూ విడివిడిగా ముగ్గులు వేయడానికి కావలసిన ప్రదేశాన్ని వివిధ భాగాలుగా విభజించి, వాటిల్లో పాల్గొంటున్న పిల్లల పేర్లు రాసి పోటీకి సిద్ధంగా ఉంచారు .ఉదయం పోటీ ప్రారంభం కాగానే పిల్లలు అందరూ ఎవరి స్థానాల్లో వారు తమ ముగ్గు పిండి పుట్టలతో బుట్టలతో సిద్ధమైపోయారు. అందులో మళ్లీ కూడా వల్లి కూడా ఎంతో హుషారుగా పాల్గొంటుంది. పిల్లలందరూ ముగ్గులు వేయడం ముగించాక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అందరూ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పాల్గొన్న వారిలో ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. ఉపాధ్యాయులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్న మొదటి బహుమతి మరెవరో కాదు వల్లి సొంతం చేసుకున్నది. ఇంకొక విషయం ఏమిటంటే ఆ బహుమతి ఆమె వెంకటేశ్వర రావు మాస్టర్ దగ్గర నుంచి తీసుకున్నది.మరుసటి రోజు తరగతిలో వెంకటేశ్వరరావు మాస్టారు" ఈరోజు నేను చెప్పే పటాన్ని ఎవరిని పిలుస్తానో వారు వచ్చి ఈ నల్లబల్లపై వేయవలసి ఉంటుంది. కాబట్టి అందరూ ఒక 10 నిమిషాలు ఆ పటాన్ని బాగా గమనించండి" అని అనగానే అందరి ముఖాల్లో వెలుగులు చూస్తూ వల్లి బాధ పడడం ప్రారంభించింది . ఉన్నట్లుండి మాస్టారు."వల్లి ఇలా రా ఈ సుద్ద ముక్కతో బోర్డుపై ఈ పటాన్ని వేయి "అన్నారు వెంటనే వల్లికి చెమటలు పట్టడం ప్రారంభమైంది. ఇది గమనించిన మాస్టారు "చూడు వల్లి నీవు ముగ్గులు వేసి మొదటి బహుమతి సాధించి కానీ ఎందుకు భయపడుతున్నావు .నీకు ఒక విషయం తెలుసా ముగ్గుల కంటే ఈ బొమ్మ చాలా సులభం. కాబట్టి ఒక్కసారి ఏకాగ్రతతో ప్రయత్నించు ,"అనగానే అనగానే వల్లి సుద్దముక్క తో బొమ్మ వేయడం ప్రారంభించింది .ఆశ్చర్యం బొమ్మను అందరికన్నా చాలా అందంగా వల్లి వేయడం చూసి పిల్లలందరూ కరతాళధ్వనులు చేశారు ."చూసావా వల్లి నువ్వు ఎంత బాగా వేశావో, ఇలాగే ప్రయత్నిస్తే ఇదేమంత పెద్ద విషయం కాదు" అని ఆయన చెప్పిన ధైర్యం వల్లి లో మరింత ఉత్సాహాన్ని నింపింది. అప్పటినుండి వల్లి బొమ్మలకు భయపడకు కొంచెం తన మిత్రునిగా చేసుకొని బొమ్మలు గీయడం ప్రారంభించి మంచి పేరు తెచ్చుకుంది. అది చూసి మాస్టారు "ఈ పాఠశాలకు రంగవల్లి ఒక అందమైన రంగవల్లి" అని మెచ్చుకున్నారు.

**సింగంపల్లి శేష సాయి కుమార్,**
**రాజంపేట, 8639635907**

# పారదర్శక, స్వేచ్ఛాయుత పాలన వైపు తొలి అడుగు

## గత ఉద్యమాల చరిత్ర గుణపాఠంగా పాలకులు ముందు కెళ్లాలి



సిహెచ్ వ ప్రభాకర్ రావు సీయర్ జర్నలిస్ట్, 9391533339

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ పాలన ప్రారంభం అయింది. కొత్త ముఖ్యమంత్రి, కొత్త మంత్రి వర్గం ఏర్పడిన మరుసటి రోజుననే ప్రజా దర్భయర్ మొదలయింది. జనాలు బారులు కట్టారు. సమస్య పరిష్కరించ బడలు, తమకు న్యాయం జరగాలు కోరుకొంటూ, వందలాది మంది సామాన్యులు బారులు తీరారు. వీరందరి సమస్యలకు వెంటనే పరిష్కారం దొరికి, అందరి సమస్యలు సత్వరంగా పరిష్కరించబడుతాయనే సంతోషం ఆ సామాన్యుల ముఖాలలో కనబడింది. ఈ ప్రభుత్వం నిజంగానే వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తుందా, అందరికీ న్యాయం చేస్తుందా అనే సందేహాలు కూడా ఉన్నాయి. కానీ, మాకు ఏదో మంచి జరుగుతుందనే ధైర్యమే సామాన్యులకు ధీమాగా ఉంటుంది. పరిష్కారం మాట ఎలా ఉన్నా, తమ సమస్యను పట్టించుకొన్నారనే తఅప్తి సామాన్యులలో కలిగించడమే ప్రభుత్వ విజయంగా చెప్పుకోవాలి. గతంలో గ్రామాస్తాయి సమస్యలను ముఖ్యమంత్రి దఅష్టికి తేవడం అంటే, స్థాకంగా ప్రభుత్వం మచేయడం లేదనే భావించాలు, సామాన్యులకు ముఖ్యమంత్రి స్థాయిలో తీర్చే సమస్యలు ఏముంటాయు ప్రశ్నించిన నాయకులు ఉన్నారు. నిజంగా, స్థాక నాయకులు, ప్రభుత్వాధికారులు సక్రమంగా మ చేస్తే, సామాన్యులు గ్రామాల నుండి రాజధాని వరకు వచ్చి, ముఖ్యమంత్రి కాలవాల్సిన అవసరం ఉండదు. ఉండకూడదు. ఇది తెలంగాణ ప్రజలు తమ స్వంత రాష్ట్రంలో జరుగుతుందు భావించారు. ఆశించారు. కానీ భంగపడ్డారు, రోజు గ్రామాలలో, వార్డులలో తిరిగే ఎమ్మెల్యేలు ప్రహకారాుకి ఇచ్చిన ప్రాముఖ్యత, సామాన్యుల సమస్యల పరిష్కారాుకి ఇవ్వకపోవడం వల్లే ఎమ్మెల్యేలు ప్రజలాకౌ దూరం అయ్యారనే విషయం గత మ్నికలలో నిరూపించారు. యుద్ధంలో ఒడిపోవడాుకి నాయకు నాయకత్వ పతిమకన్నా, సైకుల చిత్తశుద్ధి, పోరాటపటిమ కూడా అవసరమే. నాయకు చిత్తశుద్ధి, సైకులలో లేకపోతే, సైకులు నిజాయితీగా యుద్ధంలో పోరాదకపోతే, సేనాధిపతి ఎంతో గొప్పవాడైనా, యుద్ధాయమలో విజయం సాధించలేరనేది చరిత్ర చెప్పే వాస్తవం. భారాస ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు, స్థాక నాయకులకు ప్రభుత్వంపూర్తి స్వేచ్ఛా ఇచ్చి, ప్రజాసంక్షేమం చూసుకోమంటే, నాయకులందరూ తమ సంక్షేమమే ప్రజా సంక్షేము, తమ ఆర్థికాభివఅద్ధి ప్రజా అభివఅద్ధు భావించారు. గతంలో ఎన్నడూ లే కబ్జా సంస్కతి, ప్రతిపక్ష నాయకులను, సామాన్యులను తమ బాుసలుగా భావించి, ప్రజలను తిరస్కార ధోరణితో, నిర్లక్ష్యం చకేశారు. డానీ ప్రభావం మ్నికల్లో స్పష్టంగా కనబడింది. నిజాుకి దేశంలో లే ఎన్నో కొత్త సంక్షేమ పథకాలు భారాస ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టింది. తెలంగాణలో సంక్షేమ పథకాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంతో పాటు, అనేక రాష్ట్రాలు ఏదో పేరుతో, కొన్ని మార్పులతో తమ రాష్ట్రాలలో ప్రవేశ పెట్టాయి. రాష్ట్ర సంక్షేమ పథకాలలో కేంద్ర వాటా ఉంటే ఉండవచ్చు, కానీ అవే లేదా అలాంటి పథకాల అమలులు బీఅనేక ఇతర రాష్ట్రాలలో ఈ పథకాలు తెలంగాణలో విజయవంతం అయినంతగా మరే రాష్ట్రంలో అమలుకాలేదంటే అతిశయోక్తి కాదేమో. కానీ అదే సమయంలో ఎమ్మెల్యేలు ఆ పథకాల లబ్ది దారులను తమ బాుసలుగా, తాము వేసే బిచ్చాయుకి ఆశపడే ధీనులుగా భావించారు. సామాన్యులకు బతుకు తెరువుతో పాటు, గౌరవప్రదమైన, స్వేచ్ఛాయుత పరువైన జీవితం కూడా అంటే అవసరము నాయకులు గ్రహించలేకపోయారు. తెలంగాణ ఉద్యమమే స్వాభిమానం, స్వంత అస్తిత్వం కొరకు మరిచిపోయి, ఆధికారం దొరికిందే తడువుగా, ఆయా ప్రాంతలాలో సహజ వనరులను దోచుకోవడం, నిన్నటి వరకు సామాన్యులుగా ఉన్న నాయకులు ఒకేసారి వందల కోట్లకు పడగలెట్టడంతో తెలంగాణ ప్రజలు నివ్వరపోయారు. నున్నటి వరకు ఒక చిన్న ఇంతలు ఉంది, మోటార్ సైకిల్ పై తిరిగిన నాయకులు ఎమ్మెల్యే అయిన రెండేళ్లలో దొరల గడిలాంటి ఇల్లు కట్టుకోవడం, లక్షల విలువైన ఖరీధయిన కార్లలో తిరగదాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. డాుకి తోడు, వారు ప్రజలతో వ్యవహరించే తీరు కూడా ప్రజలను వారికి దూరం చేసింది. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంది చదువుకొు, ఉద్యమ కాలంలో తోటి ఉద్యమకారుల సహకారంతో కాలం వెళలబుచ్చిన వారు నాయకులుగా ఎదిగి, వందల ఎకరాల ఫామ్ హౌస్ లు కట్టుకోవడం, ఇతరుల పట్ల నీచంగా మాట్లాడం, తోటి ఉద్యమకారులను పట్టించుకొకపోవడం కూడా ప్రజలు వీరి అసహించుకోవడాుకి ప్రధాన కారణం అయింది.తెలంగాణ చరిత్రలో ఎంతో మంది నిరకుశ పాలకులను చూసిన ప్రజలు, వారు ఎలా అంతం చేశారో చరిత్ర చెపుతుంది. అలాగే గత 5-6 దశాబ్దాలలో తెలంగాణలో వచ్చిన పలు రకాల ఉద్యమాలలో సామాన్యులు ఎలా ఏడిగారో, ఒకనాటి భూస్వాములను, నిరంకుశపాలకులను ఎలా తరిమి పెట్టుకొట్టిన చారితరనుండి ఎదిగిన కొత్తతరం కొత్త పాఠాలు నేర్చుకోండి. గత పదేళ్ళ చరిత్ర ఇప్పటి కాంగ్రెస్ పాలలకులకు ఒక గుణపాఠంగా ఉపయోగపదలు, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం తన పూర్వ మూర్ఖ వైఖరితో



కాకుండా, నిన్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా, పూర్తిస్థాయి ప్రజాస్వామ్యయుత పాలన కొనసాగాలు, ప్రజలకు, ప్రజా సంఘాలకు ప్రభుత్వ తప్పులను ఎట్టి చూపే స్వేచ్ఛఅయూత వాతావరణం ఏర్పడాలు ప్రజలు కోరుకొంటున్నారు. మంత్రులు, నాయకులు ప్రజలలో రోజు తిరగడం కాదు, ప్రజాసమస్యలను పరిష్కరించడమే ప్రధానం అనే విషయ్ను ఈ నాయకులు గ్రహించాలి. గత ప్రభుత్వ వైపల్యాలను ఎత్తి చూపడం వివేకవంతమైన చర్యకాదు. ఆ తప్పులను సరిదిద్దుతూ, ప్రజాసంస్కహేమంతో పాటు, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు నిర్విరామంగా కఅషి చేయాలు ప్రజలు కోరుకొంటున్నారు ప్రజలకు కావలసింది విమర్శలు. ప్రతీకార చర్యలు కాదు. గత ప్రభుత్వ కాలంలో జరిగినవి అు హకఎప్పుకొంటున్న పొరపాట్లను, పొరపాట్లను సరిదిద్దుతూ, బాధ్యులైన అధికారులను బాధ్యులు చేస్తూ కనీస చర్యలు అవసరము ప్రజలు భావిస్తున్నారు. అధికారుల అంద లేకుండా నాయకులు అవినీతి చేయలేరు. అలాగే నాయకుల అందతోనే అధికారులు తప్పులు చేస్తారనే విషయ్ను మారిచిపోకుండా, స్వచ్ఛమైన పాలన అంధించాలు కోరుకోవడంప్రజలఅత్యాశ కాకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాుదే.

# "ప్రజల్లో అవగాహనతో అవినీతికి కళ్ళెం"

## ఎలక్షన్ కోడ్ కారణంగా ఆగిపోయిన బతుకమ్మ చీరల పంపిణీ

### చీరల పంపిణీ చేయాలని కలెక్టర్ కు వినతి



**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ చేయాలని ఆదేశించిన వెంటనే చీరెల పంపిణీ కేవలం రెండు రోజులు మాత్రమే పంపిణీ చేయగా ఎలక్షన్ కోడ్ వచ్చింది పంపిణీ చేయవద్దని మీరు (కలెక్టర్) ఆదేశించిన వెంటనే పంపిణీ నిలిపి వేయడం వల్ల చాలా పెద్ద మొత్తంలో మహిళలు చీరెలు తీసుకోలేక పోయారు. ఎలక్షన్స్ పూర్తయి కోడ్ కూడ తొలిగినందున వెనువెంటనే మున్సిపల్ ఆధీనం లో ఉన్న బతుకమ్మ చీరలను వెంటనే పంపణీ చేయవల్సిందిగా జగిత్యాల పట్టణ మహిళల పక్షాన 35 వ వార్డ్ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## ఆదివారం కృష్ణానగర్‌లో ఉచిత వైద్య పరీక్షల మెగా శిభిరం

### ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు




**సనత్ నగర్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ భోలక్ పూర్ కృష్ణానగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఈనెల 10 ఆదివారం అగర్వాల్ మానవ్ సేవా మంచ్ ఆధ్వర్యంలో 165 వ ఉచిత వైద్య పరీక్షల మెగా శిభిరాన్ని నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ మంగత్రాయ్ రాంకుమార్ తెలిపారు. స్వరూప్ ఐ సెంటర్, ప్రియాంక డెంటల్ క్లినిక్, ఎస్.ఎమ్.ఎస్., ఈ.ఎన్.టీ. హాస్పిటల్, డా.హరిబాబు స్కిన్ ఆండ్ హెయిర్ స్పెషాలిటీ సెంటర్, వాసవి ఫిజియోథెరపీ ఆండ్ రిహాబిలిటేషన్ సెంటర్ లకు చెందిన వైద్య నిపుణులు ఈ సందర్భంగా పలు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. కంటి, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, కార్డియోలాజీ, గైనకాలజీ, ఈ.ఎన్.టీ, డెంటల్, ఫిజియోథెరపీ, తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, రోగ నిర్ధారణ చేస్తారు. ఈ అవకాశాన్ని బన్సీలాల్ పేట, ఐడీహెచ్ కాలనీ, కృష్ణానగర్, భోలక్ పూర్, బోయిగూడ ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆర్గనైజర్లు విజ్ఞప్తి చేశారు.

## గాంధీ ఆవరణలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి ఆవరణలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీని గుర్తించారు. చిలకలగూడ ఎస్.ఐ. పి.కిషోర్ కథనం ప్రకారం గాంధీ ఓపీ బ్లాక్ వద్దనున్న వెయిటింగ్ హాల్ వద్ద కింద పడి ఉన్న దాదాపు 45%--%50 ఏండ్ల వయస్సు కలిగిన వ్యక్తి డెడ్ బాడీ ని ఆసుపత్రి సిబ్బంది చూసి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గాంధీ కి చేరుకొని పరిశీలించగా, మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభించకపోవడంతో డెడ్ బాడీని మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోలోని వ్యక్తిని ఎవరైన గుర్తించినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. కోరారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు రూ. 25,016 విరాళం



**కొడిమ్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు భగత్ నగర్-కరీంనగర్ వాస్తవ్యులు సిరిపురం బాలాజి-మాధురి కూతురు అక్షిత కుమారుడు ఆయాన్ష్ తల్లిదండ్రులు సుగుణ-కొండయ్య ల కుటుంబం ఆలయ నిర్మాణానికి "శాశ్వత చందా దారులు" గా రూ. 25,016 (ఇరువై అయిదు వేల పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరపున నిర్మాణ కమిటీ తరపున భక్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు.

## "ప్రజల్లో అవగాహనతో అవినీతికి కళ్ళెం"

**పింగళి భాగ్యలక్ష్మి,**
**కాలామిస్టు, రచయిత్రి గుంటూరు.**
**9704725609**



ఏదైనా మంచి పని చేద్దాం రండి అంటే రాని మన సమాజం దోచుకుందాంరా అంటే మన సమాజం లేచి పరిగెత్తుకుంటూ వస్తుంది. ప్రపంచంలో ఒక్కరోజు జరుగుతున్న అవినీతి 620 లక్షల కోట్ల రూపాయలు. కనీసం ఒక్క రోజైనా అవినీతి చేయకపోతే 620 లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యి ఎంతోమంది పేద వారికి ఆసరాగా నిలబడవచ్చు. కానీ ఇప్పట్లో ఈ అవినీతి ఏమీ ఆగే పరిస్థితి మచ్చుకు కూడా కనిపించడం లేదు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. గ్రామాల అభివృద్ధికి సర్పంచి మూల పురుషుడు. పారదర్శకత పాటించాల్సిన వారు డబ్బుకోసం అవినీతికి పాల్పడుతున్నారు. చరిత్రలో నిలిచిపోయే పనులు చేయాల్సిన వీరు నిధులు స్వాహా చేస్తూ కళంకం తెస్తున్నారు. ఎవరి విషయంలోనైనా అవినీతి నిర్ధారణ అయితే వీరికి చెక్ పవర్ రద్దుచేయాలి. నిధులు స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడిన సర్పంచులు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తీసుకువచ్చి వాటిని సక్రమంగా అమలు పరచాలి.

అలాగే ఆర్థిక వృద్ధి రేటు అన్ని పాయింట్లు మెరుగు పరుస్తాం, దేశానికి ఉన్న చెడ్డ ఇమేజ్ ని దూరం చేయడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయరు. ఏ ఒక్కరూ కూడా అవినీతి నిర్మూ లనకి ఉద్యమించరు. అన్నా హజారే లాంటి వారు ఉద్యమాలు చేస్తుంటే వారితో చేతులు కలుపుతారే తప్ప అవినీతిని సమూలంగా నిర్మూలించే ప్రయత్నం చెయ్యరు ఏ ఒక్కరు కూడా. ఈ విషయం "ట్రాన్సురెన్సీ ఇంటర్నేషనల్ సర్వే" స్పష్టం చేసింది. వందకు వంద పాయింట్లు సాధించిన దేశాలకు అవినీతిరహిత దేశంగా గుర్తింపు పెడితే మన భారతదేశం 36 పాయింట్లతో పాస్ మార్కులు తెచ్చుకోవడానికే పరిమితమైంది. 64 మార్పులు వెనుకబడి 175 దేశాల్లో 94వ స్థానానికే పరిమితమైంది. నూటికి నూరుపాళ్లు ఉన్న మన దేశం ఇమేజిని నూరవ ర్యాంకు సమీపంలో ఉండేలా చేసింది. దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి ఆర్థిక అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా తయారైంది. నాయకులు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా అవినీతిని అంతం చెయ్యకుండా సాధించేది శూన్యం అని సర్వే తేల్చి చెప్పింది. ఎంత మంది నాయకులు వచ్చినా అవినీతిని అరికట్ట లేకపోతున్నారు. దీర్ఘకాల రోగమైన అవినీతి అన్ని రంగాలకు పాకింది.



**పింగళి భాగ్యలక్ష్మి,**
**కాలామిస్టు, రచయిత్రి**
**గుంటూరు.**
**9704725609**

పాలకుల్ని చూసి ఉన్నతాధికారులు, వాళ్ళని చూసి కింది స్థాయి ఉద్యోగులు, వీళ్ళందర్నీ చూసి అందరిని సమన్వయ పరిచే బ్రోకర్లు ఇలా లంచాల రూపంలో అవినీతి సంపాదన అనేది అతి సహజమైన వ్యాపకంగా మారిపోయింది. ఎప్పుడు చేస్తారని ప్రజలు నిలదీసి పనిచేయించుకోవాల్సిన ప్రజాస్వామ్యంలో ఎందుకు చేస్తారు అనే పరిస్థితిలో ఉన్నాం మనం. దేశానికి క్యాన్సర్ బారినుండి కాపాడే మందులు ఉన్నాయి కానీ దేశాన్ని అవినీతి నుంచి రక్షించే వాళ్ళు లేక భారతమాత విల విల్లాడి పోతుంది. ఒక్కరోజన్నా అవినీతిని ఆపగలిగితే మన దేశానికి 310 లక్షల కోట్లు ఆదా అయినట్లే. ఈ డబ్బు ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

ప్రజలకు సేవలందించడానికి అధికారులు ఉన్నారు. వారు అందించే సేవలకు జీతం ఇస్తున్నారు. దానితో తృప్తి పడితే ఒక పద్ధతిగా ఉంటుంది. వచ్చే జీతం కన్నా ఎక్కువ కావాలి అని ఆశించడమే "అవినీతి". అవినీతికి పాల్పడిన వారిని సమాజం చిన్న చూపు చూసిన రోజున ఈ అవినీతి కొంత మేర తగ్గే అవకాశం ఉంది. కానీ 'ఎవరైనా ఏమైనా తినండి నేను డబ్బులు ఇస్తాను నా పని నాకు చేసి పెట్టు' అనే ప్రజలు కూడా ఉన్నారు. ఈ పద్ధతి ఇలా మ్యూచువల్ గా తయారైంది. ముందు సామాన్య మానవునిలో కూడా మార్పు వస్తే కానీ అవినీతి నిర్మూలన అనేది జరగదు. ఇలా అవినీతి అనేది ఆర్థిక అవినీతి, ఆలోచనా విధానాలలో అవినీతి. ఇది సమాజంలో పూర్తిగా చొచ్చుకుపోయింది. ముందు వ్యవస్థలో ప్రక్షాళన రావాలి. మనము మన డిపార్ట్మెంట్లు, శాఖలు దాటి పోయాము. ఎల్లలు కూడా దాటేసి పంచభూతాలను కూడా కబ్జా చేసి అవినీతికి పాల్పడుతున్నారు.

ఇంకా ప్రజలు కూడా 'మా కోసం ఏం చేస్తారు' అని కాకుండా 'మాకు ఎంతిస్తారు' అనే స్థాయికి ప్రజలు వచ్చేశారు. ప్రస్తుతం జరుగుతున్నది కూడా అదే ఇలాంటి పరిస్థితి వచ్చిందంటే ఇది ప్రజల తప్పు అనుకోవాలా? అవినీతికి కూడా ఇదే మూలం. ముందుగా ప్రజల్లో అవగాహన రావాలి. ఎలాంటి లీడర్ అయితే మన అవసరాలు తీరుస్తారు, సమాజానికి ఉపయోగపడతారు అని ఆలోచించి ఓటు వెయ్యాలి. అప్పుడు కొంత వరకు అవినీతిని అరికట్ట గలుగుతాం.

నేటి బాలలే రేపటి పౌరులు అన్న వ్యవస్థను తయారు చేస్తున్న విద్యా వ్యవస్థలో కూడా అవినీతి కొంతమేర ఉంది. ర్యాంకులు కొనుక్కోవడం, మాస్ కాపీయింగ్, అడ్మిషన్స్ మొదలైనవాటికి లంచం బాగా ఉంది. మన ప్రభుత్వ రంగంలోనే అవినీతి ఉంది. ప్రైవేట్ వ్యాపారంలో ప్రక్షాళన తో చాలా అద్భుతంగా ఉంది అనుకొంటాము. ప్రైవేట్ రంగంలో కూడా ఏమాత్రం తీసిపోకుండా అవినీతి ఉంది. ఆఖరికి మత సంస్థల్లో, స్వచ్ఛంద సంస్థల్లో కూడా అవినీతి రాజ్యమేలుతుంది. ఎక్కడ స్టార్ట్ చేయాలి, ఎక్కడ ఎండి చేయాలి అనే దానికి కొలబద్ద లేకుండా అన్ని చోట్లా, అన్ని స్థాయిల్లో, అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలుతుంది. దీన్ని మార్చాలని చూసేవాళ్ళు కొంతమేర మార్చే ప్రయత్నం చేస్తున్నారు.

అధికారులు సరిగా ఉంటే పొలిటికల్ వ్యవస్థ సరిగా ఉంటుంది. కానీ సమాజంలో రకరకాలుగా తయారైపోయి ఈ పని చేయకపోతే తప్పేమో చేయకపోతే ఇతని చేతకాని తనమని అనుకుంటారనే పరిస్థితి నుంచి మనం, మన సమాజం మారాలి. అందరూ గౌరవించే విధంగా మనం ఉండాలి. ఈయన చాలా బాగుంటారు, ఈయన చాలా కష్టపడి పనిచేస్తాడు, సమాజంలో అందరికీ ఉపయోగపడతాడు. ఈయన చేసే పనులన్నీ ప్రజలకు ఉపయోగపడతాయి అనే గౌరవం వచ్చే విధంగా తప్పకుండా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేస్తారని ఆశిద్దాం.



**టిఎల్ఎస్ఏ - 2023 ను గౌరవ కలెక్టర్ మేడం ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేసినందుకు కలెక్టర్ మేడం ఏసిఎల్బి సార్, రెవెన్యూ ఏస్సి మేడం లకు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ (టిపిఎస్ఎఫ్) తరపున డిపిఓ సార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

## ఆర్టీసీ ఉద్యోగులందరికీ కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ విజ్ఞప్తి




**కరీంనగర్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** ముందుగా ఆర్టీసీ ఉద్యోగులందరికీ నమస్కారం. ఎంతో కష్టపడి సంస్థ కోసం పాటుపడుతున్న మీ అందరికీ ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లు మరియు మెకానికులకు మనస్ఫూర్తిగా అభినందనలు. ప్రైవేటు వాహనాల ధాటిని తట్టుకుంటూ సంస్థ కోసం ఎంతో కష్టపడుతున్న మీరు శ్రమకు తగ్గ ఫలితం లేకుండా ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 9.12.2023 14.00 గంటల నుంచి ప్రవేశపెట్టబోతున్న "మహాలక్ష్మి" పథకం సంస్థకి కొత్త ఊపిరిని అందించబోతుంది. ఈ పథకం వల్ల మహిళలు ప్రైవేటు వాహనాలు వదిలి మన బస్సుల్లో ప్రయాణం చేస్తారు. మన బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుంది. ప్రభుత్వం ఆ ఖర్చు అంతా భరిస్తుంది కనుక సంస్థ నష్టాల నుంచి గట్టెక్కుతుంది. ఉద్యోగులకు రావలసిన బకాయిలు చెల్లించే అవకాశం ఏర్పడుతుంది. కనక మన బస్సుల్లో ప్రయాణించే ప్రతి మహిళను మరియు ఆడపిల్లను నిజంగా మహాలక్ష్మి లాగా గౌరవించాలి. వారిని అత్యంత గౌరవంతో బస్సులోనికి ఆహ్వానించి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలి. డ్రైవర్లు మరియు కండక్టర్ లందరూ చాలా బాధ్యతతో పని చేయాలని, బస్ స్టేషన్ లో పనిచేస్తున్న సూపర్వైజర్లందరూ తమ తమ వంతు బాధ్యతల నిర్వర్తించాలని అందరికీ మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. మీ ప్రవర్తనతో మన సంస్థకి మరియు మన రాష్ట్ర ప్రభుత్వానికి చాలా మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తున్నానని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ కోరారు.

## మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించండి

### మహిళల రక్షణ కొరకే షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు





**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ డీఎస్పీ రంగా రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు పొలస అగ్రికల్చర్ కళాశాలలో 'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, షీ టీం అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.... మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణా ను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. షీ టీమ్స్ నిర్వహణ, విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేశామని, కొంత మందిపై కేసులు నమోదు చేస్తూ, మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని అన్నారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మద్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించ ారు. ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు డైల్ 100 గాని, లేదా షీ టీమ్ 87126 707 83 గాని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వ గలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రంగ రెడ్డి, సిసిఎస్ అండ్ఏ హెచ్ టి యూ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు, రూరల్ సీఐ అరిఫ్ అలీ ఖాన్, షీ టీం ఏఎస్ఐ మీర్జా వాలి భేగ్, డబ్ల్యూపిసి పూజిత, సౌజన్య యువతీ యువకులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సాగిన గొల్లపల్లి మండల సర్వ సభ్య సమావేశం

**గొల్లపల్లి డిసెంబర్ 08 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం ఎంపీపీ నక్క శంకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నాలుగు అంశాలపై చర్చించి సమావేశం ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపిఓ సురేష్ రెడ్డి, గిర్దావర్ ఎడ్ల జీవన్, ఎంపీటీసీలు గోస్కుల రాజన్న తూర్పాటి రాజ్యలక్ష్మి గోవిందుల లావణ్య, చింతం అశోక్, మైనార్టీ కొఆప్షన్ సభ్యుడు మహమ్మద్ అలీ, సర్పంచ్ లు నల్ల శ్యామ్, పురంశెట్టి పద్మ, సిద్ధేంకి నర్సయ్య, ఆయా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## డబ్బుతో బంధం ముడి పడదు

### సుబ్రతో రాయ్ అంత్యక్రియలకు రాని అతని ఇద్దరు కుమారులు

సహారా సంస్థ యజమాని సుబ్రతో రాయ్ 2,59,900 కోట్ల రూపాయలు, 5000 సంస్థలు, 30,750 ఎకరాల భూమి సంపాదించారు. సహారా సంస్థ యజమాని సుబ్రతో రాయ్ అంత్యక్రియలకు అతని ఇద్దరు కుమారులు రాలేదు. ఈ వ్యక్తి తన పిల్లల పెళ్లిళ్లకే ఏకంగా 500 కోట్లు ఖర్చు చేశాడు. జీవితం ఇలాగే ఉంటుంది, బంధాల విలువ వేరు. సంపద విలువ వేరు. దయచేసి తెలుసుకోండి.



prajamantalau daily pages (09-12)_times of varha main (13-2).qxd 12/8/2023 9:37 PM Page 5



# వాలంటీర్లతో "ప్రాథమిక" విద్యార్థులకు ప్రయోజనం

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. వెంకయ్య ప్రకటన





**కోరుట్ల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిల్లల కోసం అనే కార్యక్రమంలో నియమించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛందంగా బోధించడం వల్ల విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి మరియు అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కే.వేంకయ్య ప్రకటించారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని శివాజీ నగర్ లో గల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "పిల్లల కోసం" నియమించిన వాలంటీర్ వేముల మమత నైపుణ్యాలను శుక్రవారం రోజున ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న పిల్లల కోసం ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంచడానికి తొలిమెట్టులో భాగంగా నియమించిన డిగ్రీ కళాశాలలకు చెందిన వాలంటీర్లు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా కొనియాడారు."పిల్లల కోసం" అనే కార్యక్రమంలో వాలంటీర్లు ప్రతీ శనివారం వారికి కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళి, నైపుణ్యాలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడం వల్ల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు గౌరవభావం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ సూచనల మేరకు శివాజీ నగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 180 మంది విద్యార్థులు ఉన్నారని,వారు క్రమశిక్షణతో పాటు డ్రెస్ కోడ్ ను అమలు పరచడం పట్ల ఆయన పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులతో స్నేహ పూర్వక సంబంధాలను కలిగి ఉండటం పట్ల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ వేముల మమతను ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెడ్మాస్టర్ వహీదుద్దీన్, ఉపాధ్యాయులు పరుశురాం, రవిబాబు,విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ వేముల మమత తదితరులు పాల్గొన్నారు. గణిత శాస్త్రమును విద్యార్థులకు బోధించడంతో విద్యార్థుల హృదయాల్లో ఆమె మంచి స్థానం సంపాదించిందని, అందువల్ల ఆమెను ప్రోగ్రాం అధికారి ప్రత్యేకంగా కొనియాడారు. ఈ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నైపుణ్యాలు బాగా ఉన్నాయని వాలంటీర్ వేముల మమత స్పష్టం చేశారు.

## సీఎం ఫ్లెక్సీ లను చింపివేసిన దుండగులు

### కాంగ్రెస్ నేతల ఆగ్రహం, బేగంపేట సీఐకి కంప్లయింట్





**సనత్ నగర్, డిసెంబర్ 08 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా సిటీలో పలు చోట్ల టీపీసీసీ డెలిగేట్ మర్రి ఆదిత్యా రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం గ్రీటింగ్ ఫ్లెక్సీలను కొందరు గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి చింపివేశారు. సిటీలోని బేగంపేట ముఖ్యమంత్రి నివాసం జ్యోతిరావు పూలే ప్రజా భవన్ వద్ద, రసూల్ పూరా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ప్యారడైజ్ ల వద్ద గత రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను దుండుగులు చింపివేశారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సాయంత్రం బేగంపేట సీఐ కి కంప్లయింట్ చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని, సీసీ కెమెరాల సాయంతో నిందితులను గుర్తించి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడ ఇలాగే తమ ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని, వాళ్ళే తిరిగి ఇప్పుడు ఈ పని చేసినట్లు తమకు అనుమానం ఉందన్నారు. ఎన్నికల్లో గొడవలు వద్దని అప్పుడు తాము ఊరుకున్నామని, కాని వారు దీనిని రిపీట్ చేస్తూ వెళ్తున్నారని, ఇక ఇప్పుడు ఊరుకునేది లేదని టీపీసీసీ సెక్రటరీ ఎన్. విఠల్, నాయకులు సి. సత్యనారాయణ, ఇబ్రహీం పటేల్, సి. సురేశ్, బి. రమేశ్, ఎం. జగదీశ్, టి. శ్రీను, ఎం. విలాస్ రావు, కే. హేమలత, యాకుబ్, సిద్ధిఖీ, కె. దానయ్యా, యాదగిరి లు హెచ్చరించారు. తమ మంచితనాన్ని చేతకానితనంగా బావించవద్దని వారు పేర్కొన్నారు.

## పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా జయకేతనం

### ఎన్నికలకు ముందు మొక్కు


### 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న

### మహిళా కాంగ్రెస్ నేత మంజులక్క



**భీమదేవరపల్లి డిసెంబర్ 08 (ప్రజామంటలు):** రాజకీయాల్లో ఎప్పుడూ ఏం జరుగుతుందో అంతు చిక్కదు. తాజాగా హుస్నాబాద్ నియోజకవర్గంలో సామాజిక సేవా రంగాలలో ముందుంటూ, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని, ఏ పార్టీ నుండి టికెట్ రాకపోయినా స్వతంత్రంగానైనా ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని అనుకున్న మంజులక్క బిజెపిలో చేరింది. కానీ కొద్ది రోజులకే పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరి నియోజకవర్గ వ్యాప్తంగా పొన్నం గెలుపు కొరకు కృషి చేసింది. పొన్నం గెలిస్తే 108 కొబ్బరికాయలతో మొక్కులు తీర్చుకుంటానని కొత్తకొండ వీరభద్ర స్వామి సమక్షంలో కోరుకుంది. కాగా ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా జయకేతనం ఎగరవేశాడు. కాగా మొక్కు తీర్చుకోవడం కోసం కర్ణకంటి మంజులా రెడ్డి శుక్రవారం కొత్తకొండ వీరన్న దేవస్థానంలో మొక్కులు చెల్లించింది.

## సిఎంను అభినందించిన ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి



**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** నూతనంగా తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందించారు. శుక్రవారం హైదరాబాద్ లో సిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ తోపాటు బాలక్రిష్ణ రెడ్డి ఉన్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సాయం

### అందచేసిన రాచకొండ కమిషనర్ చౌహాన్

**హైదరాబాద్,డిసెంబర్8:** అనారోగ్యంతో మృతిచెందిన పోలీసులకు కుటుంబాలకు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. కీసర పోలీస్ ష్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు భద్రత నుంచి వచ్చిన రూ. 6,80,951ల చెక్కు, నారాయణ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అశోక్ కుటుంబ సభ్యులకు రూ. 7,39,100 చెక్కు అందజేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులకు భద్రత నుంచి వచ్చిన రూ. 7,92,440 చెక్కు అందజేశారు. మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పింఛన్, ఉద్యోగం త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిపి డిఎస్ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న టూరిస్ట్ బస్సు

### వ్యక్తి అక్కడిక్కడే మృతి

**హైదరాబాద్,డిసెంబర్8 :** నగరంలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నర్సాపూర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై వస్తున్న మహమ్మద్ సలీమ్ అనే వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో మహమ్మద్ సలీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవేంద్ర వైన్స్ పక్కన గల్లీ నుంచి రోడ్డు పైకి ఆ వ్యక్తి బైక్‌పై వస్తుండగా ఒక్కసారిగా మార్నింగ్ ట్రావెల్స్ కి చెందిన బస్సు ఢీ కొట్టింది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## తెలుగు బడి ఏలుబడిలో తరగని కలిమి - తెలుగు వెలుగుల వ్యాప్తిలో చెదరని పరిమి

### నేటి తెలుగు వెబ్ నార్ రచ్చబండ లో పాల్గొనండి



**హైదరాబాద్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, తెలుగు శాఖలో తొలిసారిగా కంప్యూటర్ ప్రయోగశాలను ఏర్పాటు చేసి, యంత్రానువాదం, కంప్యుటేషనల్ లింగ్విస్టిక్స్ వంటి కోర్సులు పెట్టి, విద్యార్థుల చేత ఈ రంగంలో పరిశోధనలకై పురికొల్పటం చేసిన భాషాశాస్త్ర పరిజ్ఞాని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయపు విశ్రాంత ఆచార్యులు పరిమి నరసింహం తెలుగభాషపై ప్రసంగించే వెబ్ నార్ లో పాల్గొనాలనితెలుగు సంఘాల ఉమ్మది వేదిక "తెలుగు నుడి" నిర్వాహకులు కోరారు. వీరు రాసిన "ఏన్ ఇంటెన్సివ్ కోర్స్ ఇన్ తెలుగు "దేశవిదేశాల విశ్వవిద్యాలయాల్లో తెలుగు బోధనకు, మన దేశంలో తమ పాఠ్యాంశాలలో ద్వితీయ భాషగా తెలుగును బోధిస్తున్న రాష్ట్రాలలో బాగా ఉపయోగపడుతున్నది. "ఆంధ్రమహాభారతశైలీ పరిశీలనం" వీరి మరొక ఆణిముత్యం. లెక్కలేనన్ని గౌరవ పురస్కారాలు పొందిన వీరి పేరిట, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో , ఒక "బంగారు పతకం" నెలకొల్పడం , వీరి పూర్వ విద్యార్థులకు వీరి పట్ల ఉన్న గురుభక్తికి తార్కాణం. భాషాశాస్త్ర పరిజ్ఞాని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయపు విశ్రాంత ఆచార్యులు, శ్రీ పరిమి నరసింహం మన తెలుగు సంఘాల ఉమ్మడి వేదికపై, శనివారం, 09 వ తేదీ, మాపులు 7 గం. లకు జరిపే రచ్చబండలో, " తెలుగువారు కానివారికి తెలుగు నేర్పడం ఎలా ?" అంశంపై మాట్లాడతారు. సమావేశంలో పాల్గొనటానికి ఎప్పటి లాగా "దాటుమాట" (పాస్ వర్డ్) అవసరం లేని వీడియో కాల్ లింక్: ఈ క్రింది లంకెపై జత చేరాలని కోరుతున్నారు.


## ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోవాలి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ధ్వజం



**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** అధికారం పోయిందనే అక్కసుతో బిఆర్ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని, పదేళ్లు అధికారంలో ఉండి గుడ్డి గుర్రాల పళ్ళు తోమారా అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం విజయలక్ష్మి మాట్లాడుతూ.... రాయికల్ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో అవినీతి పాలనతో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని ఎమ్మెల్యే సంజయ్ మాటలు వింటే స్పష్టం అవుతోందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వంపై ఇప్పటినుంచే విషం చిమ్మడం మానుకోవాలని, జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బి.ఎస్. రాములు అభినందనలు



**హైదరాబాద్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** ప్రజలు కోరుకున్న ప్రభుత్వం ఏర్పడిందని, భిన్న స్థాయిలో విభిన్న రంగాలలో రెండేళ్లుగా చేస్తున్న కృషి ఫలించిందని, ప్రజల ఆశలకు ప్రతీకగా ప్రతినిధిగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బి.ఎస్. రాములు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంలో తన వంతు పాత్ర నిర్వహించిన గాదె ఇన్నయ్య, పాశం యాదగిరి, కోదండరామ్ వారి మిత్ర బృంధానికి, అందెశ్రీ, జర్నలిస్టులకు, కళాకారులకు, సాహితీవేత్తలకు అభినందనలు తెలుపుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజాస్వామ్య పరిపాలనలో మీరు కూడా భాగస్వాములై ప్రజలు మీపట్ల పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## బేటి బచావో బేటి పడావో పై అవగాహన




**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** జిల్లా మహిళా సాధికారత బృందం అధ్వర్యంలో జగిత్యాల రూరల్ పొలాస గ్రామ మహిళలకి బేటి బచావో బేటి పడావో పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ.... ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని, పురుషులకు ధీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచించారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. సఖి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 181, 1098 తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.

## విద్యుత్తు అంతరాయం




**కోరుట్ల రూరల్ డిసెంబర్ 08 (ప్రజామంటలు):** పైడిమడుగు సబ్ స్టేషన్ పరిధిలోగల పైడి మడుగు జోగన్పల్లి సర్పరాజ్ పూర్ గ్రామాలకు పైడిమడుగు సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 09 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయబడుతుంది. కావున ఇట్టి గ్రామాల ప్రజలు సహకరించగలరని కోరారు.

## ఆర్డీవో కు సీనియర్ సిటీజేన్స్ అభినందనలు



**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గములో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్లకు ఓటేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కే. నర్సింహ మూర్తిని ఆర్డీవో ఛాంబర్లో కలిసి తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సీనియర్ సిటీజేన్స్ అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... నడవలేని, అనారోగ్యంతో బాధ పడుతున్న 80 ఏళ్ల వయోవృద్దులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన, పోలింగ్ రోజు వృద్ధులకు వీల్ చైర్ తో పాటు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించడం పట్ల తమ అసోసియేషన్ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి. సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్, సంయుక్త కార్యదర్శి ఎం.డి. ఎక్బాల్ హుస్సేన్, జిల్లా, డివిజన్, పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత




**జగిత్యాల డిసెంబర్ 08 (ప్రజామంటలు):** తేదీ 09.12.2023 రెండవ శనివారం ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 33/11 కేవి జగిత్యాల పట్టణ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల పట్టణ -1 సెక్షన్ పరిధిలో రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణనగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి, సాయిరాం నగర్, గోవింద్ పల్లి, శ్రీరాం నగర్, వెంకటాద్రి నగర్ లలో సప్లై నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరు.

## భారీ కేక్‌ను కట్ చేసిన బాలీవుడ్ సినీ దిగ్గజం





బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర శుక్రవారం తన 88వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. ధర్మేంద్ర బర్త్‌డే సందర్భంగా జుహులోని ఆయన నివాసానికి పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. తండ్రి ధర్మేంద్ర బర్త్‌డే సందర్భంగా ఆయన కుమారులు సన్నీ డియోల్, బాబీ డియోల్ శుభాకాంక్షలు తెలిపారు. కుమారుల సమక్షంలో ధర్మేంద్ర భారీ బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. సినీ పరిశ్రమలో దిగ్గజాల వంటి దర్శక నిర్మాతలతో పనిచేసిన ధర్మేంద్ర తన సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఫూల్ ఔర్ పత్తర్, షోలే, చుప్కే చుప్కే, యాదోంకీ బారాత్, సీతా ఔర్ గీఆ, ధరంవీర్ వంటి పలు హిట్ చిత్రాల్లో నటించారు. హేమమాలిని, మీనా కుమారి, సైరా బాను వంటి ప్రముఖ నటీమణులతో ఆయన స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక ధర్మేంద్ర చివరి సారిగా కరణ్ జోహార్ రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహాని మూవీలో రణ్‌వీర్ సింగ్ తాతగా కనిపించారు.

## రజనీకాంత్ ఇల్లును చుట్టుముట్టిన వరదనీరు



మిగ్‌జాం తుఫాన్ తాకిడికి తమిళనాడు రాజధాని చెన్నై అతలాకుతలమైంది. భీకర గాలులు, కుండపోత వానతో చెన్నైలోని అనేక ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. నగరంలో కురిసిన భారీ వర్షాల ధాటికి జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాలు తగ్గి రెండు రోజులు అయినప్పటికీ నగరం ఇంకా వరద ముంపులోనే ఉంది. చాలా ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తొలగిపోలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల కొరత, కరెంటు, ఆహారం, నీరు లేక అల్లాడుతున్నారు. కేవలం సామాన్య ప్రజలే కాదు పలువురు స్టార్ సెలబ్రిటీలు కూడా ఈ వరదల్లో చిక్కుకున్నారు. ప్రముఖ స్టార్ నటుడు రజినీకాంత్ ఇంటిని కూడా వరద నీరు చుట్టుముట్టింది.. చెన్నైలోని పోయెస్ గార్డెన్ ప్రాంతంలో ఉన్న రజినీ ఇంటి బయట భారీగా వరద నీరు నిలిచిపోయింది. నీటి ఎద్దడి కారణంగా ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రజినీకాంత్ ఇంటి వద్ద వరదనీటికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## రామ్‌చరణ్‌ను కలిసిన నెట్‌ఫ్లిక్స్ కో.సిఇఓ ఫొటోలు వైరల్



టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ చిత్రం భాషతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా అదరగొట్టింది. ఆడియన్స్ ను మెప్పించడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఎన్నో అంతర్జాతీయ అవార్డులను కొల్లగొట్టింది. అంతేకాదు, భారతీయ సినిమా ఖ్యాతిని 'ఆర్ఆర్ఆర్' చిత్రం ఆస్కార్ వేదిక వరకూ తీసుకెళ్లింది. ఈ చిత్రంలోని 'నాటు నాటు' పాట ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ చిత్రం ఆస్కార్ స్థాయిలో వెలుగులు విరజిమ్మిన నేపథ్యంలో టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫేమ్ అంతర్జాతీయ స్థాయికి చేరింది. హాలీవుడ్ నుంచి కూడా రామ్ చరణ్‌కి ఆఫర్స్ వెల్లువలాగ వస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ కో- సీఈవో టెడ్ సరాండొస్ గురువారం హైదరాబాద్‌లో అడుగుపెట్టి నేరుగా టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నివాసానికి విచ్చేశారు. ఇక ఈ భేటీలో రామ్ చరణ్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్ నిర్మాత శోభు యార్లగడ్డ తదితరులు ఉన్నారు. వీరందరితో టెడ్ సరదాగా కాసేపు ముచ్చటించారు. అనంతరం భారత్‌లో తమ తదుపరి ప్రణాళికల గురించి, వ్యాపార విస్తరణ, సినిమాలు తదితర అంశాలపై చర్చించారు. ఇక ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు.. ఈ భేటీ క్యాజువల్‌గా జరిగిందా.. ఏదైనా ప్రాజెక్టు కోసం జరిగిందా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## ఆ ఒక్క డైలాగ్‌కు పడిపోయా : కియారా అద్వానీ

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా.

# యానిమల్ సినిమాపై అల్లు అర్జున్ ప్రశంసల జల్లు

బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ హీరోగా నటించిన 'యానిమల్' మూవీ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్‌ను పరుగులు పెట్టిస్తుంది. మొదటిరోజు ఈ సినిమా రూ.116 కోట్లు వసూలు చేయగా.. రెండో రోజు ఏకంగా రూ.236 కోట్లు వసూలు చేసింది. ఇక మూడో రోజు వరల్డ్‌వైడ్‌గా రూ.356 కోట్లు వసూళ్లు రాబట్టింది. తాజాగా ఈ చిత్రం రూ.563 కోట్లతో దూసుకుపోతుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా చూసిన పలువురు సినీ ప్రముఖులు యానిమల్‌పై రివ్యూలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా చూసిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చిత్ర యునిట్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. యానిమల్ సినిమా జస్ట్ మైండ్ బ్లోయింగ్ అని.. ఆ సినిమాటిక్ బ్రిలియన్స్ పిచ్చెక్కించిందని ట్విట్టర్ వేదికగా తెలిపాడు. రణబీర్ కపూర్ ఇండియన్ సినిమా ఎక్స్‌పీరియన్స్‌ను వేరే లెవల్ కు తీసుకువెళ్లావు. చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. మీ మ్యాజిక్‌తో నా నోట మాటలు రావడం లేదు. రష్మిక, బ్రిలియంట్ గా నటించావ్ ఇప్పటి దాకా నీ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇది, ఇంకా ఇలాంటివి మరెన్నో చేయబోతున్నావని అర్థం అవుతోంది. బాబీ డియోల్ మీ నటన మమ్మల్ని సైలెంట్ చేసింది, మీ టెరిఫిక్ నటనకు నా రెస్పెక్ట్. యంగ్ హీరోయిన్ తృప్తి గుండెలను బ్రేక్ చేస్తోంది, ఇంకా చేస్తుందని భావిస్తున్నాను. మిగతా అందరు నటీనటులు, టెక్నీషియన్లు కూడా సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లారు, వాళ్లందరికీ కంగ్రాట్స్. సందీప్ రెడ్డి వంగా జస్ట్ మైండ్ బ్లోయింగ్. మీరు అన్ని సినిమా పరిమితులను అధిగమించారు, మీరు మరోసారి మా అందరినీ గర్వపడేలా చేశారు. మీ సినిమాలు ఇప్పుడు మరియు భవిష్యత్తులో




భారతీయ సినిమా ముఖచిత్రాన్ని ఎలా మార్చబోతున్నాయో నేను స్పష్టంగా చూడగలనని అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# తారక్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్

### డంకీ, సలార్ సినిమాలతోపాటు దేవర టీజర్?

టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా.. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'దేవర'. ఈ చిత్రంతో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా టీజర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ తారక్ ఫ్యాన్స్ వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ టీజర్‌పై ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. దేవర టీజర్‌ను డిసెంబర్ 25న కానీ లేదా జనవరి 1 విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియాలో టాక్ నడుస్తుంది. అయితే లేటెస్ట్‌గా దేవర టీజర్‌ని డిసెంబర్ 22న విడుదల కానున్న రెండు పాన్ ఇండియా సినిమాలు సలార్, డంకీ సినిమాలతో థియేటర్స్‌లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం దేవరకి సాలిడ్ రీచ్ దొరికేసినట్లే. ఓవర్సీస్‌లో డంకీ సినిమాకి, ఇండియాలో సలార్ సినిమాకి సాలిడ్ బజ్ ఉంది కాబట్టి ఈ సినిమాలకి పాటు దేవర టీజర్ అటాచ్ చేస్తే బాగుంటుంది అని మేకర్స్ అలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## యానిమల్‌లో ఆ సన్నివేశం గురించి ఆమె ఏం చెప్పిందంటే



త్రిప్తి డిమ్రి పేరు ఇప్పుడు ప్రతి దగ్గరా మారుమోగుతోంది. ఆమె అగ్ర నటి అని కాదు, లేదా ఆమె కథానాయకురాలిగా చేసిన సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది అని కాదు. ఆమె 'యానిమల్' చంనితిఎజీశ్రీ సినిమాలో చేసిన ఒక బోల్డ్ సన్నివేశంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్, రష్మిక మందన్న జంటగా నటించారు. ఈ సినిమాలో రెండో సగంలో రణబీర్ కపూర్ తో త్రిప్తి డిమ్రి కనిపిస్తుంది. అందులో భాగంగానే ఒక సన్నివేశంలో రణబీర్ తో పాటు త్రిప్తి నగ్నంగా కనిపిస్తారు. ఈ సన్నివేశం చెయ్యడానికి చాలా ధైర్యం ఉండాలి, అలాగే ఇది ఒక బోల్డ్ సన్నివేశం. దీని గురించి త్రిప్తి ఇంతవరకు మాట్లాడలేదు, ఇప్పుడు మాట్లాడుతున్నారు. విడుదలైన రోజు ఏమీ అంత బజ్ ఆమె గురించి రాలేదుట, కానీ రెండో రోజు నుంచీ ఆమె గురించి అందరూ ఆరా తీయడం మొదలెట్టారు అని చెప్తోంది. ఆమెకి కూడా చాలా మెసేజ్ లు, ఫోన్ కాల్స్ వచ్చాయి అని చెప్తోంది. "ఈ సినిమా రంగంలోకి రావటానికి, నటిని అవడానికి ఎవరూ నన్ను ఫోర్స్ చెయ్యలేదు. నాకిష్టమై నేను వచ్చాను. నటనలోకి దృష్టి పెట్టాక, నేను అన్ని రకాల పాత్రలను పోషించాలని అనుకున్నాను. నా పాత్ర కథకి ఎంత అవసరమో అంత చెయ్యడానికి కూడా నేను సిద్ధం అయ్యాను," అని చెప్పుకొచ్చింది. ఈ 'యానిమల్' సినిమా గురించి మాట్లాడుతూ, ముందుగా దర్శకుడు సందీప్ వంగా ఆ సన్నివేశం గురించి చెప్పారు, అలాగే కథ కూడా నేరేట్ చేశారు. నేను అలా చెయ్యడం కథకి చాలా అవసరం అనుకున్నాను, అందుకే చేసాను. షూటింగ్ చేసేటప్పుడు కేవలం నలుగురం మాత్రమే ఆ గదిలో వున్నాము అని చెప్పింది త్రిప్తి. "నేను, రణబీర్ కపూర్, దర్శకుడు సందీప్, సినిమాటోగ్రఫర్ మేము నలుగురమే ఆ గదిలో వుండి ఈ సన్నివేశం చేసాము. ప్రతి ఐదు నిముషాలకి దర్శకుడు సందీప్ నన్ను 'అర్ యు ఒకే' అని అడుగుతూనే వున్నారు. అలాగే ఈ సన్నివేశం చేసేటప్పుడు రణబీర్ ఎంతో నెర్వస్ గా ఫీల్ అయ్యారు, ఇది కథకి అవసరం," అని చెప్పింది త్రిప్తి ఆ సన్నివేశం గురించి. రణబీర్ చాలా మంచి నటుడే కాకుండా, మంచి వ్యక్తి కూడా. ఇందులో ఇంకో సన్నివేశం ఉంటుంది, అది నేను ఏమి జరిగిందో నిజం చెప్పడం, అప్పుడు నేను కొంచెం నెర్వస్ గా ఫీల్ అయితే, రణబీర్ అప్పుడు తాను కొత్త నటి అని చూడకుండా ఎంతో సపోర్ట్ చేసారని చెప్పింది. త్రిప్తి మొదటి క్రష్ షా రుఖ్ ఖాన్ అయితే, రణబీర్ కపూర్ రెండో క్రష్ అని చెప్పింది. "అతనితో నటించడం చాలా ఆనందంగా వుంది, అతను ఒక గొప్ప నటుడు, అలాగే గొప్ప మనిషి కూడా" అని చెప్పింది. ఇంతకు ముందు సినిమా 'బుల్ బుల్' లో రేప్ సన్నివేశంలో చెయ్యడం కష్టం అయింది, కానీ ఈ 'యానిమల్' లో ఇంటిమేట్ సన్నివేశం చెయ్యడం చాలా సులువుగా చేసేసా అని చెప్పింది త్రిప్తి.



## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిపికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు



**హైదరాబాద్,డిసెంబర్8:** బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపట్టి, దోషులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే, బాధితులతో కలిసి రాచకొండ సీపీ డిఎస్ చౌహన్‌కు లిఖిత ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటువంటి బెదిరింపులకు భయ పడే వారు ఎవరూ లేరని, బాధితులకు తాను అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన వారు 10 మందికి పైగా బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని, ముఖ్యంగా బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వారి భర్తలు, నాయకులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని చెప్పారు. ఇది హేయమైమన చర్యగా ఆయన అభివర్ణించారు. నిందుతులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తాము సీపీని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మల్కాజిగిరిలో రాజకీయ కక్షలు ఎగసిపడు తున్నాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ కార్పొరేటర్లుకు, నాయకులకు వచ్చే బెదిరింపు ఫోన్ కాల్స్ నియోజకవర్గంలో కలం కలం రేపుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల నడుమ పోటీ తీవ్రంగా జరిగింది. ఎవరికి వారు తామే గెలుస్తామంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. కాని, ఎన్నికల ఫలితాలు కొందరికి భిన్నంగా వచ్చాయి. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి 49,479 ఓట్ల భారీ మెజారిటితో ఘన విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లు దక్కించుకోగా నగర, శివారులలో మాత్రం బిఆర్ఎస్ విజయ ఢంకా మోగించింది. కాని, గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, ముఖ్య నాయకులకు బెదిరింపు కాల్స్ అధికంగా వస్తుండటంతో మల్కాజిగిరిలో రాజకీయ మంటలు రేపుతోంది. మా అన్ననే ఓడిస్తారా..రా.. మీ అంతు చూస్తాం అంటూ కార్పొరేటర్లకు , మాజీ కార్పొరేటర్లుకు, నాయకులు ఎన్నికల ఫలితాల అనంతరం ఫోన్‌లు వస్తున్నాయి. గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునితయాదవ్ భర్త మేకల రాముయాదవ్, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా భర్త ఉపేందర్‌రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి భర్త శ్రీనివాస్‌రెడ్డి , జవహర్‌నగర్ కార్పొరేటర్ ఏకె మురుగేష్, మౌలాలి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా భర్త అమీనుద్దీన్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్‌గౌడ్‌లకు వరుసగా గత మూడు రోజుల నుండి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఇందులో విచిత్రం ఏమిటంటే ఈ కాల్స్ అన్నీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫోన్ నుండి రావడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు విస్మయం వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. టెక్నాలజీని ఉపయోగించి ఓడిపోయిన అభ్యర్థి అనుచరులు, ఇలా బెది రింపు కాల్స్ చేస్తున్నారని తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, బాధితులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏకె మురుగేష్, అమీనుద్దీన్, ఎన్. జగదీష్ గౌడ్‌లతో కలిసి శుక్రవారం రాచకొండ పోలీసు కమిషనర్ డిఎస్ చౌహన్‌కు ఫిర్యాదు చేశారు.

## అమెరికాలో భారతీయ సంతతి వ్యాపారి కాల్చివేత

**వాషింగ్టన్,డిసెంబర్8:** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం న్యూపోర్టు సిటీలో భారతీయ సంతతికి చెందిన మోటెల్ యజయానిని ఓ ఆగంతకుడు కాల్చి చంపాడు. అనంతరం అతను కూడా కాల్చుకుని చనిపోయాడని పోలీసులు చెప్పారు. ఈ ఘటన బుధవారం జరిగింది. తాము వచ్చే సమయానికి మోటెల్ యజమాని 46 ఏళ్ల సత్యేన్ నాయక్ మోటెల్ బయట తూటా గాయాలతో పడి ఉన్నట్లు పోలీసులు చెపారు. తీవ్రంగా గాయాలయిన నాయక్‌ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా ఆయన అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు. మోటెల్‌లోని ఓ గదిలో నిందితుడు ట్రాయ్ కెల్లమ్ తలుపులు వేసుకుని దాక్కుని ఉన్నాడని, లొంగిపోవాలని కోరినా అతను పట్టించుకోలేదని, స్పెషల్ రెస్పాన్స్ టీమ్ గదిలోకి వెళ్లబోయే సరికి అతను తన దగ్గర ఉన్న హ్యాండ్‌గన్‌తో కాల్చుకుని చనిపోయాడని పోలీసు అధికారి కీత్ లూయిస్ చెప్పారు.

# తొలి టీ20కి వరుణ గండం

దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న తొలి టీ20కి ముందు ఉత్కంఠ నెలకొంది. మ్యాచ్ ఆదివారం జరుగుతుంది. అయితే, ఈ మ్యాచ్‌కి ముందు ఓ సమస్య అభిమానులను కలవరపెడుతోంది. దర్బన్‌లో ఆదివారం వర్షం కురుస్తుందని వాతావరణ వివరాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఖచ్చితంగా అభిమానులకు శుభవార్త కాదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఆక్యూ వెదర్ ప్రకారం ఆదివారం 45 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. అంటే వర్షం ఆటను ఆపివేయవచ్చు. అది ఆటగాళ్లకు, అభిమానులకు చాలా నిరాశ కలిగిస్తుంది. తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది మధ్యలో ఉన్న ఆటగాళ్లకు అసౌకర్యంగా ఉంటుంది. ఉష్ణోగ్రత 21-మార్క్ చుట్టూ ఉంటుందని పేర్కొంది. ఆతిథ్య జట్టుకు ఐడెన్ మార్క్రామ్ నాయకత్వం వహిస్తుండగా, భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ బాధ్యతలు నిర్వహించనున్నాడు. టీ20 ప్రపంచకప్‌నకు సన్నద్ధమయ్యేందుకు ఇదో మంచి అవకాశం అని ఇరు జట్లూ భావిస్తున్నాయి. సిరీస్‌లో ఇది తొలి గేమ్ కావడంతో ఇరు జట్లూ విజయంతో ఆరంభించాలని చూస్తున్నాయి. రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.



### భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్..

#### టీ20 సిరీస్..

డిసెంబర్ 10: 1వ టీ20- కింగ్స్‌మీడ్, దర్బన్
డిసెంబర్ 12: 2వ టీ20- సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా
డిసెంబర్ 14: 3వ టీ20 - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్

#### వన్డే సిరీస్..

డిసెంబర్ 17: 1వ - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్
డిసెంబర్ 19: 2వ - సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా
డిసెంబర్ 21: 3వ - బోలాండ్ పార్క్, పార్ల్

#### టెస్ట్ సిరీస్..

డిసెంబర్ 26-30: 1వ టెస్ట్- సూపర్‌స్పోర్ట్ పార్క్, సెంచూరియన్
జనవరి 3-7: 2వ టెస్ట్- న్యూలాండ్స్, కేప్ టౌన్

### దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు భారత జట్టు:

#### భారత టీ20 జట్టు..

యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్, వైస్ కెప్టెన్). సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మాథ్యూ బ్రీట్జ్‌కే, నాండ్రే బెర్గర్, గెరాల్డ్ కోయెట్జీ, డొనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, స్యాబ్సహమ్, తబ్రీస్తాన్, ఆండిలే, కేశవ్ త్రిస్థాన్, ఆండిలే లిజాడ్ విలియమ్స్. లుంగి ఎన్గిడీ.

## ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి దిగ్గజ క్రికెటర్ డేవిడ్ వార్నర్







రిటైర్మెంట్ విషయంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మిచెల్ జాన్సన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దిగ్గజ క్రికెటర్ డేవిడ్ వార్నర్ తాజాగా స్పందించాడు. ఓ ప్రముఖ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడాడు. మిచెల్ మాట్లాడిన విషయాన్ని తాను తప్పుబట్టనన్న వార్నర్ ఎవరి అభిప్రాయాలు వారికుంటాయని చెప్పాడు. వాటిని వ్యక్తపరిచే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అతడు అన్నాడు. అసలేం జరిగిందంటే.. ఆసీస్ స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్, పాకిస్థాన్ టెస్టు సిరీస్ అనంతరం రెడ్‌బాల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నాడు. ఈ క్రమంలో, బాల్ టాంపరింగ్ వివాదంలో ఏడాది నిషేదం ఎదుర్కొన్న వార్నర్ గ్రాండ్ సెండాఫ్‌కు అనర్హుడని జాన్సన్ అన్నాడు. దీనిపై తాజాగా స్పందించిన వార్నర్, ఈ వ్యాఖ్యలు చేశాడు. వార్నర్‌కు కమిన్స్ మద్దతు.. ఈ వివాదం నేపథ్యంలో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్, వార్నర్?కు మద్దతుగా నిలిచాడు. అతడు వార్నర్, స్మిత్?తో కలిసి చాలా కాలంపాటు క్రికెట్ ఆడానని అన్నాడు. "మేము ఒకరినొకరికి మద్దతుగా నిలుస్తాం. నేను వార్నర్, స్మిత్‌తో కలిసి అనేక సంవత్సరాలు క్రికెట్ ఆడాను. ఇలాంటి పరిస్థితుల్లో మనకు వస్తున్న మద్దతును అప్పుడప్పుడు గుర్తుంచుకోవాలి. నన్ను నా తల్లిదండ్రులు గొప్పగా పెంచారు. అది నాకు ప్రతిరోజూ కష్టపడి పనిచేయడం నేర్పింది. అలా కష్టపడి చేయాలన్న ఆలోచనను నా తల్లిదండ్రులు నాలో నాటారు. మీరు ప్రపంచ వేదికపైకి వచ్చినప్పుడు ఏం జరుగుతుందో మీకు తెలియదు. మీ చుట్టూ మీడియా ఉంటుంది. చాలా విమర్శలు వస్తాయి. దాంతోపాటు చాలా సానుకూల అంశాలు కూడా ఉన్నాయి. క్రికెట్‌కు మద్దతు ఇవ్వడానికి ప్రజలు ఇక్కడికి వస్తున్నారు. ముఖ్యంగా ఆస్ట్రేలియన్ క్రికెట్. ఇది అద్భుతమైనది పరిణామం" అని కమిన్స్ అన్నాడు. పాకిస్థాన్, ఆస్ట్రేలియా గడ్డపై మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (సిడ్నీ)తో జరిగే ఆఖరి మ్యాచ్‌తో వార్నర్ టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నాడు.

# సౌతాఫ్రికా గడ్డపై ప్రపంచ రికార్డ్ సృష్టించనున్న కింగ్ కోహ్లీ





భారత క్రికెట్ జట్టు డిసెంబర్ 10 నుంచి దక్షిణాఫ్రికా పర్యటనను ప్రారంభించనుంది. అక్కడ రెండు జట్ల మధ్య మొదట మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో పాటు చివరగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కూడా జరగనుంది. ఈ పర్యటన కోసం ప్రకటించిన మూడు ఫార్మాట్ స్క్వాడ్‌లలో, పరిమిత ఓవర్ల సిరీస్ కోసం చాలా మంది సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చారు. అయితే, టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లితో సహా పలువురు సీనియర్ ఆటగాళ్లు జట్టులో చేరనున్నారు. ఈ టెస్టు సిరీస్‌లో ప్రపంచ క్రికెట్‌లో భారీ రికార్డ్ సృష్టించగల విరాట్‌పై అందరి దృష్టి ఉంది. 2023లో వన్డేలు, టెస్టుల్లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ ఏడాది వన్డేల్లో కోహ్లీ 27 మ్యాచ్‌ల్లో 72.47 సగటుతో 1377 పరుగులు చేశాడు. ఇక టెస్టుల విషయానికొస్తే, కోహ్లీ 7 మ్యాచ్‌ల్లో 10 ఇన్నింగ్స్‌ల్లో 55.70 సగటుతో 557 పరుగులు చేశాడు. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే తొలి టెస్టు మ్యాచ్‌లో విరాట్ 66 పరుగులు చేస్తే.. ఈ ఏడాది అంతర్జాతీయ ఫార్మాట్‌లో 2000 పరుగుల మార్క్‌ను దాటడం ఖాయంగా నిలుస్తోంది. ఇప్పటివరకు, కోహ్లి తన అంతర్జాతీయ క్రికెట్‌లో 6 సార్లు ఈ ఫీట్‌ను సాధించి, శ్రీలంక మాజీ ఆటగాడు కుమార సంగక్కరతో కలిసి సంయుక్తంగా నంబర్ వన్‌గా నిలిచాడు. ఒకవేళ కోహ్లీ ఆఫ్రికాలో 66 పరుగులు చేయగలిగితే, ప్రపంచ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడుసార్లు 2000 పరుగుల మార్క్‌ను దాటిన తొలి ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. దక్షిణాఫ్రికాలో టెస్టు ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ రికార్డును పరిశీలిస్తే, కరేబీయన్ గడ్డపై విరాట్ ఏడు మ్యాచ్‌ల్లో 51.36 సగటుతో 719 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లి బ్యాట్‌తో రెండు సెంచరీలు, మూడు అర్ధసెంచరీలు చేశాడు. టెస్టుల్లో ఆఫ్రికన్ జట్టుపై కోహ్లీ రికార్డు గురించి మాట్లాడితే, అతను 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 56.18 సగటుతో 1236 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, నాలుగు అర్ధసెంచరీలతో కూడిన ఇన్నింగ్స్‌లు ఉన్నాయి.

### దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు భారత జట్టు:

భారత టీ20 జట్టు:
యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్, వైస్ కెప్టెన్). సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

#### భారత వన్డే జట్టు:

రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (కెప్టెన్-వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ముఖేష్ కుమార్, అవేష్ ఖాన్, అర్ష్దీప్ సింగ్, దీపక్ చాహర్.

#### భారత టెస్టు జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ , ముఖేష్ కుమార్, మహ్మద్ షమీ (ఫిట్‌నెస్ ఆధారంగా), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిద్ధ్ కృష్ణ.

## శ్రీశాంత్‌కు షాక్ కు లీగల్ నోటీసులు జారీ




టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్ శ్రీశాంత్‌కు షాక్ తగిలింది. లెజెండ్స్ లీగ్ క్రికెట్- ఎల్‌ఎల్‌సీ కమిషనర్‌అతడికి లీగల్ నోటీసులు జారీ చేశారు. శ్రీశాంత్, టోర్నమెంట్‌లో ఆడుతూ తన కాంట్రాక్ట్‌ను ఉల్లంఘించాడని అందులో పేర్కొన్నారు. గంభీర్‌పై ఆపోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలను ఎల్‌ఎల్‌సీ తప్పుబట్టింది. ఆ వీడియోలు డిలీట్? చేస్తేనే అతడితో తదుపరి చర్చలు జరుపుతామని తెలిపింది. అటు అంపైర్లు కూడా ఈ గొడవపై తమ రిపోర్ట్‌ను ఎల్‌ఎల్‌సీ యాజమాన్యానికి సమర్పించారు. అయితే అందులో శ్రీశాంత్?ను గౌతమ్ గంభీర్ ఫిక్సర్ అన్నాడన్న విషయం ఎక్కడా పేర్కొనలేదు. ఎల్?ఎల్?సీలో భాగంగా ఇటీవల ఇండియన్ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఇండియా క్యాపిటల్స్ జట్టుకు గంభీర్ కెప్టెన్ కాగా, శ్రీశాంత్ గుజరాత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మ్యాచ్ రెండో ఓవర్‌లో శ్రీశాంత్ బౌలింగ్‌లో గంభీర్, వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి ఊపుమీదున్నాడు. ఈ క్రమంలో శ్రీశాంత్, గంభీర్ వైపు తీక్షణంగా చూశాడు. దీంతో గంభీర్ ఏ మాత్రం తగ్గకుండా ఏంటి అన్నట్లుగా శ్రీశాంత్?ను చూశాడు. దీంతో మైదానంలోనే ఇద్దరి మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇంతలో ఫీల్డ్ అంపైర్లు కలగజేసుకొని ఇద్దరికి నచ్చజెప్పారు. మ్యాచ్? తర్వాత శ్రీశాంత్? సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అందులో "మైదానంలో గంభీర్? నన్ను 'ఫిక్సర్, ఫిక్సర్' అని అన్నాడు. నేను నవ్వుతూ ఏమన్నావ్? అని అడిగా అంతే. మళ్లీ తను అలాగే అన్నాడు. మధ్యలో వచ్చిన అంపైర్లతో కూడా పరుష పదజాలాన్ని ఉపయోగిస్తూ మాట్లాడాడు. నేను అతడిని ఒక్క మాట అనలేదు. చెడుగా ప్రవర్తించలేదు. అయితే అతడు 'సిక్సర్' అని అంటే నేను 'ఫిక్సర్' అని ప్రచారం చేస్తున్నానంటూ, అతడి మద్దతుదారులు అతడ్ని కాపాడాలని చూస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ప్రజలు నిజాన్ని గమనించాలి" అని శ్రీశాంత్ అన్నాడు. ఇక గంభీర్?ను తాను రెచ్చగొట్టకపోయినా, అతడే తనతో గొడవ పడ్డాడని, అతడు సీనియర్లకూ మర్యాద ఇవ్వడని చెప్పాడు. ఇదిలా ఉండగా, దీనిపై గంభీర్ స్పందించాడు. టీమ్‌ఇండియా జెర్సీ ధరించి ఉన్న అతడి ఫొటోను షేర్ చేస్తూ, 'ప్రపంచం మొత్తం దృష్టిని ఆకర్షించాలని చూసినప్పుడు నవ్వుతూ ఉండాలి' అనే క్యాప్షన్ రాసుకొచ్చాడు. దీనికి మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించి 'నవ్వు సరైన సమాధానం బ్రదర్' అని కామెంట్ చేశాడు.

# సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు సిద్ధమైన సూర్యకుమార్ సేన



ఆస్ట్రేలియాతో టీ20ఐ సిరీస్ తర్వాత సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడనుంది. ఇప్పటికే కరేబీయన్ గడ్డపై చేరుకున్నన టీమిండియా.. ఆదివారం నుంచి పొట్టి ఫార్మాట్‌లో తలపడేందుకు సిద్ధమైంది. ఇండో-ఆఫ్రికా మధ్య తొలి టీ20 మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది, ఏ సమయంలో జరుగుతుంది?, లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ పూర్తి సమాచారం ఓసారి చూద్దాం.. భారత్ - దక్షిణాఫ్రికా మధ్య సుదీర్ఘ సిరీస్ ప్రారంభానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇప్పటికే కరేబీయన్ గడ్డ చేరిన టీమిండియా ఆటగాళ్లు నేటి నుంచి ప్రాక్టీస్ ప్రారంభించనున్నారు. భారత్ మొదట ఆఫ్రికాతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. తర్వాత రాహుల్ కెప్టెన్సీలో కేఎల్ మూడు వన్డేలు, రోహిత్ శర్మ కెప్టెన్సీలో రెండు టెస్టులు ఆడనుంది. మరి, ఇండో-ఆఫ్రికా తొలి టీ20 మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది? పూర్తి సమాచారం ఇప్పుడు తెలుసుకుందాం. భారత్-దక్షిణాఫ్రికా మధ్య తొలి టీ20 మ్యాచ్ ఎప్పుడు భారత్ వర్సెస్ సౌతాఫ్రికా తొలి టీ20 మ్యాచ్ డిసెంబర్ 10 ఆదివారం జరగనుంది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య తొలి టీ20 మ్యాచ్ ఎక్కడ జరుగుతుంది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. భారత్-దక్షిణాఫ్రికా మొదటి టీ20 మ్యాచ్ ఎక్కడ చూడాలి. ఇండియా సౌత్ ఆఫ్రికా 1వ టీ20 మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. అలాగే, డిస్నీ హాట్‌స్టార్ యాప్‌లోనూ చూడొచ్చు. భారత్-దక్షిణాఫ్రికా తొలి టీ20 మ్యాచ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది? భారత్-దక్షిణాఫ్రికా మధ్య తొలి టీ20 మ్యాచ్ రాత్రి 9:30 గంటలకు ప్రారంభం కానుంది. భారత టీ20 జట్టు: యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్). వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మాథ్యూ బ్రీట్జ్‌కే, నాండ్రే బెర్గర్, గెరాల్డ్ కోయెట్జీ, డొనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, స్యాబ్సహమ్, తబ్రీస్తాన్, ఆండిలే, కేశవ్ త్రిస్థాన్, ఆండిలే లిజాడ్ విలియమ్స్. లుంగి ఎన్గిడీ.

# అహ్మదాబాద్ పిచ్‌కు 'యావరేజ్' రేటింగ్




భారత్ వేదికగా ఈ ఏడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌కు విశేషాదరణ దక్కింది. తొలి మ్యాచ్ నుంచి ఆఖరి వరకు ఎంతో ఉత్కంతగా సాగిన ఈ పోరులో తుది మ్యాచ్ భారత్ - ఆస్ట్రేలియా మధ్య జరిగింది. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్?లో ఇరు జట్లు పోటాపోటీగా ఆడినప్పటికీ విజయం మాత్రం ఆస్ట్రేలియా జట్టుకు దక్కింది. అయితే వన్డే ప్రపంచ కప్‌కు వేదికలుగా నిలిచిన కొన్ని స్టేడియాల పిచ్‌లకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) రేటింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియానికి యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. రెండో సెమీ ఫైనల్స్‌కు వేదికైన కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ కూడా అదే రేటింగ్‌ను ఇచ్చింది. ఫైనల్స్‌లో ఉపయోగించిన పిచ్‌కు ఐసీసీ మ్యాచ్ రిఫరీతో పాటు జింబాబ్వే మాజీ బ్యాట్స్‌మెన్ ఆండీ పైక్రాఫ్ట్ రేటింగ్ ఇచ్చారు. ఇక ఆస్ట్రేలియా- దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ-ఫైనల్?కు వేదికైన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్ పిచ్‌కు మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ రేటింగ్ ఇచ్చాడు. గతంలోనూ భారత్‌తో ఆస్ట్రేలియా, పాకిస్థాన్? ఆడిన మ్యాచుల్లో పిచ్‌లకు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. చెన్నై వేదికగా ఆస్ట్రేలియా, భారత్ తలపడ్డాయి. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు ఢీకొట్టాయి. అయితే ఈ రెండు పిచ్‌లకు 'యావరేజ్' రేటింగ్ ఇచ్చింది. దీనిపై అప్పట్లో టీమ్‌ఇండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ అసహనం వ్యక్తం చేశాడు. కేవలం హైస్కోరింగ్ మ్యాచులపైనే ఫోకస్ పెట్టడం అనేది కరెక్ట్ కాదని ఆయన అన్నాడు. అది కూడా వన్డేల్లో అలా చేయకూడదని, బ్యాటర్ల టెక్నిక్‌కు ఓ పరీక్ష ఉండాలని చెప్పాడు. 'ఆ రెండు పిచ్‌లకు ఐసీసీ మేనేజ్?మెంట్ యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. దీన్ని నేను ఏమాత్రం సమర్థించను. అవి చాలా మంచి వికెట్లని నా ఫీలింగ్' అని ద్రవిడ్ చెప్పాడు. మంచి పిచ్ అంటే భారీ స్కోర్లు నమోదవ్వాలనే ఆలోచనే తప్పని ఆయన అభిప్రాయపడ్డాడు. స్పిన్ బౌలింగ్, స్ట్రైక్ రొటేషన్, ఎఫెక్టివ్ బ్యాటింగ్ ఇలా ఎన్నో స్కిల్స్‌ను మెచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAG-TIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com